పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 169 | శుక్రవారం 3-4-2026 | పేజీలు 12 | వెల 5/-

## భారత రక్షణ ఎగుమతులు రూ. 38,424 కోట్లు

**2025-26లో రికార్డు స్థాయిలో 62 శాతం వృద్ధి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: మీడియా టుడే**
భారత రక్షణ ఎగుమతులు 2025–26 ఆర్థిక సంవత్సరంలో సరికొత్త రికార్డును సృష్టించాయి. మొత్తం ఎగుమతులు రూ. 38,424 కోట్లకు చేరి గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 62శాతం వృద్ధిని నమోదు చేశాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. గురువారం సోషల్ మీడియా ద్వారా ఆయన స్పందిస్తూ.. రక్షణ ఎగుమతుల్లో వచ్చిన ఈ భారీ పెరుగుదల భారత రక్షణ సామర్థ్యాలపై ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా రక్షణ ఎగుమతుల్లో భారత్ సరికొత్త విజయగాథను లిఖిస్తోందన్నారు. ఈ ఎగుమతుల్లో ప్రభుత్వరంగ రక్షణ సంస్థల వాటా 54.84 శాతం కాగా, ప్రైవేటు సంస్థల వాటా 45.16శాతం ఉంది. భారత్ ప్రస్తుతం 80 కంటే ఎక్కువ దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోంది. ఎగుమతి సంస్థల సంఖ్య 128 నుంచి 145కు పెరిగింది. భారత రక్షణరంగ ఎగుమతులు 2024-25లో రూ.23,622 కోట్లున్నాయి.

## గ్యారంటీలపై సందేహాలుంటే
# తెలంగాణకు రండి

**- అమలు తీరును ప్రత్యక్షంగా చూపిస్తాం - కేరళ సీఎంకు రేవంత్‌రెడ్డి ఆహ్వానం**



**హైదరాబాద్, మార్చి 2: మీడియా టుడే**
కేరళ యూడీఎఫ్ ప్రకటించిన 5 గ్యారంటీలపై విమర్శలు చేస్తున్న వాళ్లు అవి ఎలా అమలవుతాయో తెలుసుకోవాలంటే తెలంగాణకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రత్యక్షంగా చూసి.. తమ ట్రాక్ రికార్డు పరిశీలించుకోవచ్చన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు తెలంగాకు వస్తే తాము గ్యారెంటీలను ఎలా అమలు చేస్తున్నామో ప్రత్యక్షంగా చూపిస్తామంటూ ఆహ్వానించారు. కేరళలో పినరయి విజయన్ పాలన ముగిసిందని, ఇక యూడీఎఫ్ స్వర్ణయుగం మొదలు కానుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రం కొచ్చిలో గురువారం యూడీఎఫ్ ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీ, పినరయి విజయన్‌లను రాజకీయ సోదరులుగా పోల్చారు. ఒకరు ఢిల్లీని పాలిస్తుంటే.. మరొకరు కేరళను పాలిస్తున్నారన్నారు. దేవుడి సొంత భూమి కేరళలో దేవుడి ఆస్తికి రక్షణ లేకుండా పోయిందని శబరిమల బంగారం దారి మళ్లింపు ఘటనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అవినీతి, అసమర్థ, కుటుంబ పాలన విషయంలో పినరయి విజయన్, కేసీఆర్‌లకు దగ్గర పోలికలు ఉన్నాయని రేవంత్ అన్నారు. 2014 నుంచి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణను కేసీఆర్ పాలిస్తే పదేళ్లుగా కేరళలో విజయన్ పరిపాలిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గద్దె దించినట్లుగానే ఈ ఎన్నికల్లో కేరళ ప్రజలు విజయన్‌ను గద్దె దింపుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. "పో మోనే విజయా" డైలాగ్‌పై మీడియా అడిగిన ప్రశ్నకు రేవంత్ స్పందిస్తూ, విజయన్ తమకు రాజకీయ ప్రత్యర్థి అని, విమర్శ చేయకుండా ఎలా ఉంటామని బదులిచ్చారు. అవినీతి నియంత్రణ, పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడం, కేంద్ర పథకాలను వినియోగించుకోవడం, కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన నిధులను రాబట్టుకోవడం తమ ప్రాధాన్య అంశాలని సీఎం రేవంత్ చెప్పారు. కేంద్రం, రాష్ట్రాలకు ఇచ్చే నిధులు ఏమీ ప్రధాని మోదీ కరుణ చూపడంతో వచ్చేవి కావని, అవి రాష్ట్రాల ప్రజల హక్కు అని స్పష్టం చేశారు.

**తొలి క్యాబినెట్ నుంచే హామీలను అమలు**


యూడీఎఫ్ ఐదు గ్యారెంటీలు అమలు సాధ్యమా అంటున్న వారికి సమాధానం తెలంగాణ రాష్ట్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి క్యాబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల మేర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. సాగు చేసుకునే రైతులకు ఎకరాకు రూ.12 వేలు చొప్పున ఏడాదికి రూ.18 వేల కోట్లు రైతు భరోసా కింద అందజేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికి 67,173 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, వివిధ శాఖల్లో నియామకాలు పూర్తి చేయడంతో పాటు ప్రజల సమక్షంలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, 10 వేల బస్సులు, 50 వేల సిబ్బందితో ఉన్న ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నెలకు రూ.6 వేల నుంచి రూ.7 వేల వరకు ఆదా అవుతోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటినిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. 500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.



## నేటి నుంచి మహేశ్ గౌడ్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్, ఏప్రిల్ 2 మీడియా టుడే**
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించనున్నారు. కొత్తగా ఏర్పాటైన డీసీసీ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొనేందుకు మహేశ్ గౌడ్.. జిల్లాల పర్యటనను గతంలోనే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తన జిల్లా పర్యటనకు విరామం ఇచ్చారు. శుక్రవారం నుంచి తన పర్యటనను తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో నాలుగు జిల్లాలు పర్యటించి.. ఆయా డీసీసీల కార్యవర్గాలతో సమావేశమవుతారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై ఈ సమావేశాల్లో దిశానిర్దేశం చేయనున్నారు. కాగా, గాంధీభవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం టీపీసీసీ కల్లు గీత కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

## 'భూభారతి'తో భూ సమస్యలు పరిష్కారం




**ఆమనగల్లు, ఏప్రిల్ 2 మీడియా టుడే**
రాష్ట్రంలో రెవెన్యూ సంస్కరణలలో భాగంగా ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు, భవిష్యత్‌లో భూ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమీకృత భూ భారతి పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు రెవెన్యూ శాఖ, హౌసింగ్, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి తెలిపారు. ఈ కొత్త విధానంలో భూ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామన్నారు. భూము ల రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే నెంబర్‌కు సబంధించి భూదార్ నంబర్ ఇవ్వడంతో పాటు సరిహద్దులు, పక్కా కొలతలతో కూడిన మ్యాప్‌లను డాక్యుమెంట్‌తో పాటు అందించనున్నట్లు పేర్కొన్నారు. పక్కా ఆధారాలతోనే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మునిసిపాలిటి పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సమీకృత భూ భారతి పోర్టల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రెవెన్యూశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూములకు భద్రత, భరోసా కల్పించేలా భూ భారతి చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని చెప్పారు. భూములు అమ్ముకున్న, కొనుగోలు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇకపై ఏ రైతు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా భూ భారతి పోర్టల్‌ను తెచ్చామన్నారు. ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత వచ్చే ఫలితాలను బట్టి మార్పులు, చేర్పులు చేసి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలంలో, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి పోర్టల్ అమలు చేస్తామని తెలిపారు.

## ఎవరి కోసం ఈ యుద్ధం?

**అమెరికా ప్రజలారా.. మీతో మాకు ఏ విధమైన శత్రుత్వం లేదు**

**విధ్వంసంతో పసిపిల్లల్ని హత్య చేస్తున్నారు.. ఇది పరాక్రమమా?**

**ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ బహిరంగ లేఖ**



**టెహ్రాన్, ఏప్రిల్ 2: మీడియా టుడే**
ఇరాన్ మీద ఏకపక్ష దాడుల్ని ప్రారంభించి ఆ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ తదితరుల్ని బలిగొన్న తర్వాత.. ట్రంప్ గత నెల తొలివారంలో ఇరానీయుల్ని ఉద్దేశించి ఓ పిలుపునిచ్చారు. 'కొన్ని తరాలకుగానీ రాని అవకాశం మీకు కల్పిం చాం.. ప్రభుత్వాన్ని మీ చేతుల్లోకి తీసుకోండి!' అని పేర్కొన్నారు. అయితే, ఆయన ఊహించినదానికి భిన్నంగా ఇరాన్ ప్రజలు తమ ప్రభుత్వం వెంట బలంగా నిలబడ్డారు. అందుకే, ఆ దేశం అమెరికా, ఇజ్రాయెల్‌ల సంయుక్త దాడిని దీటుగా ఎదుర్కొంటోంది. మరోవైపు, ఇరాన్‌పై యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యం లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అమెరికా ప్రజల్ని ఉద్దేశించి గురువారం ఓ బహిరంగ లేఖ రాశారు. 'అమెరికా ప్రజలారా! మాతో ఎటువంటి సమస్య లేకపోయినా మీ అధ్యక్షుడు మా మీద ఎందుకు యుద్ధం చేస్తున్నారో గుర్తించండి. ఆయుధాల కంపెనీల కోసం, ఇజ్రాయెల్ కోసం ఈ యుద్ధంలోకి దిగారు. మీ సైనికుల ప్రాణాల్ని బలి పెడుతున్నారు. మీరు కట్టిన పన్నుల్ని నీళ్లలాగా ఖర్చు చేస్తున్నారు. సాధారణ ప్రజలైన మీతో మాకు ఎటువంటి శత్రుత్వం లేదు' అని పేర్కొన్నారు. మూడు పేజీల ఈ లేఖలో ఇరాన్ ప్రాచీన నాగరికత నుంచి నేటి పరిస్థితుల వరకూ స్థూలంగా, సూటిగా తన అభిప్రాయాలను పెజెష్కియాన్ వెల్లడించారు. 'మానవ చరిత్రలోనే ఇప్పటికీ కొనసాగుతున్న అతి ప్రాచీన నాగరికతల్లో మాదొకటి. చారిత్రకంగా, భౌగోళికంగా, సైనికపరంగా మాకు అనుకూలతలు ఉన్నప్పటికీ మేం మా ఆధునిక చరిత్రలో ఎన్నడూ ఇతర ప్రాంతాల మీద ఆక్రమణకు, ఆధిపత్యానికి, యుద్ధానికి దిగలేదు. అదే సమయంలో, మా మీద ఎవరైనా దాడులు చేస్తే వాటిని ప్రతిసారీ విజయవంతంగా తిప్పికొట్టాం. మాకు ఏ దేశం మీదా శత్రుత్వం లేదు. అంతేకాదు, ప్రభుత్వాలకు.. అవి పాలించే ప్రజలకు మధ్య తేడా ఉందన్న విషయంలో ఇరాన్ ప్రజలకు స్పష్టత ఉంది. ఇది మా సంస్కృతిలో, మా సమష్టి చేతనలో ఒక భాగం. కాబట్టి, ఇరాన్‌ను ఒక శత్రువు గా చూపటం అనేది చారిత్రకంగా చూసినా, ప్రస్తుత పరిస్థితుల ప్రకారమైనా సరైనది కాదు. అయినప్పటికీ సైనిక ఆధిపత్యం, ఆయుధ పరిశ్రమ, వ్యూహాత్మక మార్కెట్ల మీద నియంత్రణ కోసం కొన్ని బలీయమైన శక్తులు ఇరాన్‌ను ఒక బూచిగా చూపుతున్నాయి. లేని శత్రువును ఉన్నట్లు సృష్టిస్తున్నాయి' అని పెజెష్కియాన్ పేర్కొన్నారు.



# అమరావతి ఇక శాశ్వతం!

**పార్లమెంటు చట్టం.. తిరుగులేని శాసనం**

**'చట్టబద్ధత'ను ఓర్వలేకే జగన్ డ్రామాలు**

**వాకౌట్ చేసిన ఆ పార్టీని బ్లాకౌట్ చేయాలి**

**పార్లమెంటు చట్టం తిరుగులేని శాసనం: సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఏప్రిల్ 2 మీడియా టుడే**
ప్రజా రాజధాని అమరావతి, దాని నిర్మాణం కోసం రైతులు చేసిన త్యాగాలు శాశ్వతంగా ఉంటాయని, ఇకపై అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు అమరావతి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం ద్వారా తిరుగులేని శాసనాన్ని లిఖించారని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెంలో గురువారం సాయంత్రం నిర్వహించిన 'అమరావతి విజయోత్సవ సభ'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అమరావతి బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిన ఈ రోజు.. ప్రజాస్వామ్య గొప్పతనాన్ని, ప్రజల సంకల్ప బలాన్ని చాటి చెప్పిన రోజు' అని పేర్కొన్నారు. అనేక కుట్రలను దాటుకుని అమరావతిని రక్షించుకున్నామని, ప్రజా రాజధానిని సాధించుకున్నామన్నారు. రాష్ట్ర రాజధానికి పార్లమెంటు చట్టబద్ధత కల్పించడాన్ని ప్రజా విజయంగా ఆయన అభివర్ణించారు. అమరావతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పార్టీలు అమరావతికి సహకరించి, దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజుగా మార్చాయని ఆనందం వ్యక్తం చేశారు. "పార్లమెంటులో అమరావతికి తిరుగులేని శాసనం చేసుకున్నాం. పార్లమెంటులో అమరావతి బిల్లు పెడితే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి అండగా నిలబడినా.. ఒకే ఒక్క దిక్కుమాలిన పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించింది. ఇంతటి నీతిమాలిన రాజకీయం నా చరిత్రలో చూడలేదు. ఆ పార్టీ నేతలు అమరావతిని శ్మశానం అన్నారు. రాజధానితో మూడు ముక్కలాట ఆడారు. అడ్రస్ లేకుండా పోయారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని ఓర్వలేని జగన్.. మావిగన్ అంటూ ఓ కొత్త ప్రతిపాదనతో డ్రామాకు తెరలేపారు. తెలుగుజాతి ఆత్మగౌరవం వీరికి పట్టదు. ప్రజలు, రాష్ట్ర భవిష్యత్తు గురించీ పట్టదు. విధ్వంసాలు చేయడం.. విషం చిమ్మడం, ప్రజలను భయభ్రాంతులను చేయడం. అమరావతిని చంపాలనుకున్న ఆ పార్టీకి భవిష్యత్తు లేకుండా చేయాలి. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తుంటే చట్టసభ నుంచి ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ప్రజలు ఆ పార్టీని బ్లాక్ ఔట్ చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## 16 నుంచి
# మళ్లీ పార్లమెంట్

**మూడు రోజుల పాటు నిర్వహణ**

**మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం**

**ఆగమేఘాలపై మహిళా బిల్లు ఎందుకు పెడుతున్నారు: కాంగ్రెస్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 మీడియా టుడే**
చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించే నారీ వందనా అధినియమ్‌ను ప్రవేశపెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న మోదీ ప్రభుత్వం ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు పార్లమెంట్ ఉభయ సభలను మళ్లీ సమావేశపరచాలని నిర్ణయించింది. గురువారం సాయంత్రం ఉభయ సభలు ప్రోరోగ్ కావడానికి బదులు వాయిదా పడ్డాయి. తాము బడ్జెట్ సమావేశాలనే ప్రస్తుతం వాయిదా వేసి మళ్లీ రెండు మూడు వారాల్లో ప్రారంభించాలనుకుంటున్నామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు గురువారం తెలిపారు. బడ్జెట్ సమావేశాలను మళ్లీ సమావేశపరుస్తారా అని కాంగ్రెస్ నేత జైరాంరమేశ్ రాజ్యసభలో అడగడంతో ఆయన ఈ విషయం వెల్లడించారు. కేవలం రాజకీయ కారణాల వల్లే మహిళా బిల్లును ఆగమేఘాలపై ప్రవేశపెడుతున్నారని, ఎన్నికల కోడ్‌కు ఇది విరుద్ధమని జైరాంరమేశ్ వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. 30 నెలలుగా ఈ విషయంలో ఎందుకు నిర్ణయం తీసుకోలేదని, జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతా మన్నవారు ఇప్పుడెందుకు ఆ బిల్లును తేవాలనుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. కాగా ఎన్నికలైన తర్వాత తాము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖ రాసిన విషయం ఖర్గే ప్రస్తావించగా అలా సాధ్యం కాదని కిరెణ్ రిజిజు చెప్పారు. ప్రజలకిచ్చిన వాగ్దానం నెరవేర్చడమే తమ కర్తవ్యమని, దానికీ ఎన్నికలకూ సంబంధం లేదన్నారు. ఈ బిల్లును ఇక ఆలస్యం చేయవద్దని తాము ప్రార్థిస్తున్నామని చెప్పారు. కాగా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని ఎప్పుడు బిల్లు ప్రవేశపెట్టాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉన్నదని బీజేపీ ఎంపీ జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. ఇది అప్రజాస్వామికమని ఖర్గే వ్యాఖ్యానించారు. కాగా మహిళా రిజర్వేషన్‌లో భాగంగా దళితులు, బీసీలకు రిజర్వేషన్ మాటేమిటని ఆర్‌జేడీ ఎంపీ మనోజ్ ఝా ప్రశ్నించారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కు పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుకు ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది.

# తుతూ మంత్రంగా గొల్లపెల్లి గ్రామసభ

**- మొక్కుబడిగా ముగిసిన సమావేశం**

**- జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మీడియా టుడే రిపోర్టర్( సట్టా రాజశేఖర్)**

**అధికారుల గైర్హాజరుపై గ్రామస్తుల ఆగ్రహం**

**- అభివృద్ధి పనుల చర్చ అటకెక్కెనని విమర్శలు**



మండల కేంద్రమైన గొల్లపెల్లిలో గురువారం నిర్వహించిన గ్రామసభ కేవలం'తుతూ మంత్రం'గా సాగింది. గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయాల్సిన ఈ సభ, అధికారుల నిర్లక్ష్యం ప్రణాళిక లోపంతో మొక్కుబడి కార్యక్రమంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.

**అధికారుల ముఖం చాటు**

గ్రామ సభకు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరై ప్రజల సమస్యలు వినాల్సి ఉండగా,కీలక శాఖల అధికారులు గైర్హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది .కేవలం కొద్దిమంది కిందిస్థాయి సిబ్బందితో సభను నిర్వహించడంపై గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.గొల్లపెల్లి మండల కేంద్రం లో 14 వార్డులు ఉండగా 10 మంది వార్డు సభ్యులు హాజరు కాకపోవడంతో గ్రామస్టులు ఆందోళన చెందరు. "ప్రజా సమస్యలను పట్టించుకోని పక్షంలో సభలు ఎందుకు నిర్వహిస్తున్నారు?" అని యువకులు అధికారులను నిలదీశారు.

**చర్చకు రాని సమస్యలు:**

గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్య, తాగునీటి ఎద్దడి, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై చర్చ జరుగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది. కనీసం గతంలో చేపట్టిన పనుల వివరాలు,నిధుల వినియోగంపై కూడా స్పష్టమైన వివరణ ఇవ్వలేదని ప్రతిపక్ష నాయకుడు సరసాని అనిల్ రెడ్డి ఆరోపిస్తున్నారు. సభలో చర్చించిన అంశాలపై సరైన తీర్మానాలు చేయకుండానే ,కేవలం సంతకాల సేకరణతో సభను ముగించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెండాలో ఉన్న అంశాలను పక్కన పెట్టి,సభను తూతూమంత్రంగా ముగించడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ,గొల్లపెల్లిలో తిరిగి పూర్తిస్థాయిలో గ్రామసభ నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలి.స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేసారు.

# బ్యాంకుని మోసం చేసి తొమ్మిది లక్షలు లోన్ తీసుకున్న నలుగురు మోసగాళ్లు

**అరెస్ట్ చేసిన ఏనుకూరు పోలీసులు- ఏసిపి వసుంధర యాదవ్,ఎస్ఐ పి.సంధ్య**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి 9 లక్షలకు పైగా బ్యాంకు రుణాలు పొందిన ముగ్గురుని కల్లూరు పోలీసులు అరెస్టు చేశారు. కల్లూరు డివిజన్, ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు పొందిన నలుగురిపై కేసు నమోదు చేసి, ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. ఏన్కూర్ గ్రామీణ బ్యాంకు శాఖా నిర్వాహకులు కె.వి. ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. విచారణలో భాగంగా 2024 ఏడాది లో బ్యాంకులో బంగారు ఆభరణాల విలువ నిర్ధారించే అధికారి (గోల్డ్ అప్రైసర్) శ్రీపాది సతీష్ (ఎ 1), శ్రీపాది మౌనిక (ఎ 2) (పరారీ) , రామచంద్రోజు జయమ్మ (ఎ 3),రామచంద్రోజు నరేష్ (ఎ 4)లు కుమ్మక్కై సుమారు 242.25 గ్రాముల బరువున్న నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా తాకట్టు పెట్టి (రూ. 9,53,000/-) తొమ్మిది లక్షల యాభై మూడు వేల విలువైన బంగారు రుణాలను పొందినట్లు పేర్కొన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో ఇటీవల ఆ ఖాతాలు నిరర్థక ఆస్తులుగా (ఎన్ పి ఎ ఎస్) మారాయని, దీంతో బ్యాంకు అధికారులు వేలం ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఆసమయంలో తాకట్టు పెట్టిన ఆభరణాలు నకిలీవని గుర్తించారని తెలిపారు. ఈనేపథ్యంలో నిందుతులైన శ్రీపాది సతీష్, రామచంద్రోజు జయమ్మ, రామచంద్రోజు నరేష్ లను అరెస్టు చేసి, న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు చెప్పారు. ఎ 2 శ్రీపాది మౌనిక పరారీ లో ఉన్నట్లు తెలిపారు.ఎవరైనా ఇటువంటి మోసపూరిత చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పని ఏసీపీ అన్నారు.

# థాంక్స్‌టు సీఎం రేవంత్ రెడ్డి

**రైతు కమిషన్ బృందం - -పారాక్వాట్ నిషేధంపై రైతు కమిషన్ హర్షం**

**-అత్యంత విషపూరితమైన పారాక్వాట్ ద్వారా వందలాది రైతుల ప్రాణాలు పోయాయి.**

**- రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా నిషేధం విధించాలి.**

**-సీఎం రేవంత్ రెడ్డి, అగ్రికల్చర్ మినిస్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కమిషన్ ఛైర్మన్, సభ్యులు.**

**-కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ని శాలువాతో సన్మానించిన సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, భూమి సునీల్**



రాష్ట్ర ప్రభుత్వం పారాక్వాట్ గడ్డి మందు నిషేదించడం హర్షించదగ్గ విషయమని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ఇవాళ రైతు కమిషన్ కార్యాలయంలో కమిషన్ ఛైర్మన్, సభ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అత్యంత విషపూరితమైన పారాక్వాట్ నిషేదించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిన్న జీవో విడుదల చేయడం సంతోషకరమన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు రైతు కమిషన్ బృందం స్పెషల్ థాంక్స్ చెప్పింది. అత్యంత విషపూరితమైన పారాక్వాట్ వల్ల వందలాది మంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో గడ్డి, కలుపు మందులను నిషేదించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రైతు సంఘాల నేతలు రైతు కమిషన్ దృష్టికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనితో రంగంలోకి దిగిన రైతు కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, నిపుణులతో రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి.. విషపూరితమైన పారాక్వాట్ ను నిషేదించాలని కమిషన్ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. రైతు కమిషన్ సూచన మేరకు అసెంబ్లీ లో తీర్మానం పెట్టడం, నిన్న జీవో విడుదల చేయడం సంతోషమన్నారు. రాష్ట్రంలో గడ్డి మందు నిషేదించడంతో పాటు దేశంలో కూడా నిషేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రానికి లేఖ రాయడం కూడా శుభపరిణామం అని తెలిపారు. ఇక రైతులు కూడా విషపూరితమైన గడ్డి కలుపు మందుల వైపు వెళ్లొద్దని కమిషన్ ఛైర్మన్, సభ్యులు కోరారు. ప్రాణాలకు హాని చేయని, నేల పాడుచేయని కలుపు మందులను వాడాలని సూచించారు. వీలయితే కలుపు తీసే యంత్ర పరికరాలు వినియోగిస్తే మంచిదన్నారు. ఈ సమావేశంలో కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తోపాటు సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, భూమి సునీల్ వున్నారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డికి కమిషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు.

# పాపన్న ఆశయ సాధనకు పోరాడుదాం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్ 02 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు బహుజనులం అందరం కలిసి కట్టుగా పోరాడుదాం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అగ్ర వర్ణ దోపిడి నీ అరికడుతూ పాపన్న ప్రజాల కోసం పోరాటం చేసిన చరిత్ర ను ప్రజల్లోకి తీసుకోవాలని కోరారు. బానిస విముక్తి నుంచి బహుజనులు మోల్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు దేశగని శ్రీశైలం గౌడ్, ఏఎంసి డైరెక్టర్ దేశగని నాగరాజు, వార్డ్ సభ్యులు కోట రాజు, అందే అరుణ్, దయానంద్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలను ఇంటి ముందు పూడ్చిపెట్టిన ఘటన

**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో చోటుచేసుకుంది**

మంగళవారం హైదరాబాద్ కూకట్ పల్లి కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో భర్త రెండో వివాహం చేసుకుని తరచూ వేధిస్తుండడంతో మనస్థాపానికి చెందిన ... మొదటి భార్య స్రవంతి తన ఇద్దరు కుమారులకు ఉరివేసి తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి.... నిన్న మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి వారి సొంత గ్రామమైన... వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండా మృతురాలు బంధువులు తీసుకు రావడం జరిగింది. స్రవంతి బంధువులు ప్రవీణ్ ఇంటి ముందు గుంతలు తీసి మృతదేహాలను పాతి పెట్టేందుకు ప్రయత్నించిగా పోలీసులు అడ్డుకున్నారు. అయినా మృతదేహాలు అర్ధరాత్రి వరకు అక్కడే మించి ఆందోళనకు దిగారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులను అడ్డుకుంటున్నప్పటికీ స్రవంతి బంధువులంతా పోలీసుల కళ్ళల్లో కారంపొడి చల్లి ఇద్దరి పిల్లలు కార్తీక్, కౌశిక్ లో మృతదేహాలను భర్త ప్రవీణ్ ఇంటి ముందు తీసిన గొయ్యి లో పూడ్చిపెట్టారు... స్రవంతి మృతి దేహాన్ని గ్రామ శివారులో భర్తకు సంబంధించిన చేలకలలో(భూమిలో) ఖననం చేసిన స్రవంతి బంధువులు .

# యజమానికి తెలియకుండా జెసిబి యంత్రానికి జిపిఎస్‌ను అమర్చిన గుర్తుతెలియని వ్యక్తులు

**నర్సంపేటలో కలకలం రేపిన సంఘటన**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోకలకలం రేపిన వింత ఘటన! ఒక వైపు సాంకేతికత ప్రాణాలను కాపాడుతుంటే, మరోవైపు అదే సాంకేతికతను కొందరు కేటుగాళ్లు దొంగచాటు పనులకు వాడుతున్నారు. తాజాగా, ఒక జెసిబి యజమానికి చమటలు పట్టించే ఉదంతం వెలుగులోకి వచ్చింది.నర్సంపేట పట్టణానికి చెందిన బ్రిక్స్ వ్యాపారి ఓర్సు రాజు తనకు ఓ జెసిబి ఉంది. తాను సూచించిన పనులకు జెసిబి డ్రైవర్ యంత్రాన్ని తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ క్రమంలో జేసీబీ యంత్రాన్ని సర్వీసింగ్ చేయిస్తుండగా జిపిఎస్ అమర్చిన విషయం తెలిసింది. తమకు తెలియకుండానే తమ వాహనం ఎక్కడికి వెళ్తోంది? ఏం చేస్తోంది? అన్న విషయాన్ని ఎవరో నిశితంగా గమనిస్తున్నారని తెలిసిన ఆ యజమాని ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆ జెసిబి యంత్రానికి రహస్యంగా జిపిఎస్ ట్రాకర్‌ను అమర్చడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు ఆ వ్యక్తులు ఎవరు? ఆ జెసిబి కదలికలను ఎందుకు కనిపెట్టాలనుకుంటున్నారు? ఆ వాహనాన్ని దొంగిలించే ప్లాన్ వేస్తున్నారా? లేక మరేదైనా నేరపూరిత కుట్ర దాగి ఉందా? వాహన తనిఖీలో ఊహించని విధంగా బయటపడ్డ ఆ చిన్న పరికరం ఇప్పుడు పోలీసులకు సవాల్‌గా మారింది. దీనిపై బాధితుడు నర్సంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ , జీతం చిట్టీలు ఇవ్వాలి

**ఐఎఫ్టియు నాయకులుఎం.డి జాఫర్**

**టి శ్రీనివాస్ డిమాండ్**



**మందమర్రి/ మీడియా టుడే ఏప్రిల్ 2026:**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ప్రతినెల 10వ తారీఖున జీతాలు , జీతం చిట్టీలు ఇవ్వాలని ఐఎఫ్టియు నాయకులుఎం.డి జాఫర్ టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని సింగరేణిలో జీవో ఉన్నప్పటికీ దాదాపు మూడు నాలుగు సంవత్సరాల నుండి జీతం చిట్టీలు కానీ సీఎం పిఎఫ్ చిట్టీలు గానీ కాంట్రాక్టర్లు ఇవ్వకపోవడం అలాగే దానిని సింగరేణి అధికారులు పర్యవేక్షించకపోవడం విచారించదగ్గ విషయం అనేకసార్లు సీఎం పిఎఫ్ చిట్టీలు జీవితం చిట్టీలు ఇవ్వాలని అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపనే లేదు కార్మికులు తాము దాచుకున్న డబ్బులు ఎన్ని ఉన్నాయో సీఎం పిఎఫ్ లో జమ అవుతున్నాయో లేదో అని ఆందోళనలో కార్మికులు ఉన్నారు తక్షణమే వారికి ఇవ్వవలసిన పాత చిట్టి లతోపాటు ఈ సంవత్సరం ఈనెల జీతం చుట్టూ సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని ఐఎఫ్టియుగా డిమాండ్ చేస్తున్నాం లేదా కార్మికులు చేసే ఆందోళనకు సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించవలసిన వస్తుందని డిమాండ్ చేశారు.

# ఉచిత గాలికుంటు నివారణ టీకాలు




**మీడియా టుడే. మానకొండూర్ ఏప్రిల్ 02.**

మానకొండూర్ మండలంలోని ఊటూరు, మద్దికుంట గ్రామశీలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంని గ్రామ సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి-కిషోర్ , బుర్ర శ్రీధర్ ,ఉపసర్పంచ్ ముదిగంటి తిరుపతి రెడ్డి,చిల్ల శ్రీధర్ ప్రారంభించడం జరిగింది.మొత్తం 514 పశువులకు టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంని మండల పశువైద్యాధికారులు డాక్టర్ అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత నిర్వహించారు, సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి, మమత, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియు, కుమార్, అరున్ సాగర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి,రాజేశం, రైతులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**


**నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని, సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్ ,మూడుముంతల గంగరాజు యాదవ్, వివిధ సంఘాల నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహానికి మకర తోరణం బహూకరణ



**నడిగూడెం ఏప్రిల్ 2 (మీడియా టుడే)–:**

నడిగూడెం మండలం రామాపురం గ్రామం లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి గ్రామానికి చెందిన వరికెల శ్రీను రమాదేవి దంపతులు హనుమాన్ జయంతి సందర్భంగా 30 వేలు విలువ చేసే మకర తోరణాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు.

# దండేసి దండం పెడితే సరిపోదు

**వారి అడుగుజాడల్లో నడవాలి**

**బెల్లంకొండ వెంకటేశ్వర్లు,- KGKS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**



**నడిగూడెం ఏప్రిల్ 2 ( మీడియా టుడే):–**

సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాపన్నని యాది చేసుకోవడమే కాదు వారి అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి. పాపన్న జీవిత విశేషాలు, వారి గొప్పతనం చెప్పుకుంటూ పోతే సరిపోదు. కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలి. మన రాజ్యాంగంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించాలని చెప్పుకున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి.పేదరికం మరింత పెరుగుతుంది. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. కుల పీడన, అసమానతలు పట్టిపీడిస్తున్నాయి. అగ్రకుల దూరహంకారాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయి. తక్కువ కులం అని చిన్న చూపు చూడడం, గుడిలోకి రానీయకపోవడం నేటికీ కొనసాగు తున్నాయి. ఇక రాజకీయ రంగంలో కోటీశ్వరులదే పైచేయి. మామూలు వాళ్లు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో అంబేద్కర్ రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల కోసం పోరాడాలి. కూలీలు, రైతులు, శ్రామికుల తరపున నిలబడాలి కలబడాలి. శ్రామిక రాజ్యం స్థాపన కోసం, సామ్యవాద సాధన లక్ష్యంగా అడుగులు వేయాలి. అదే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని అన్నారు.ముందుగా సంఘం జెండాను ఎరగాని లింగయ్య ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రామిని విజయ వర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు మిర్యాల గురవయ్య,కాసాని శ్రీనివాసరావు, గ్రామ వార్డు మెంబర్ మిర్యాల శ్రీను,స్థానిక డాక్టర్ ఆర్.ఎం.పి వీఎల్ఎన్ గౌడ్, సోమ వీరయ్య, మండవ నాగమణి, పోలంపల్లి రాజు, పోలంపల్లి చిన్న వీరయ్య, బెల్లంకొండ లింగయ్య, బెల్లంకొండ వెంకయ్య, మిర్యాల శీను ,మిర్యాల గురుస్వామి ,కన్నెబోయిన ఉప్పలయ్య ,రాజుల కృష్ణమూర్తి, పగడాల బుచ్చిరెడ్డి ,కాంపాటి ఉపేందర్, గుజ్జ కోటయ్య, రెడ్డి మల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన గ్రామ సభలు

**-గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా టుడే 02:** తెలంగాణ లో ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందరికి చేరాలనే గొప్ప ఆశయం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహిస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం రోజు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆ వరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభ లో పాల్గొన్నారు. ఈ సుదర్భంగా సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందించాలని అధికారులను కోరారు. పథకాలు రాని అర్హులు తిరిగి నమోదు చేసుకోవాలని కోరారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్ లు గ్యాస్ సబ్సిడీ ఇతర పథకాలు రాని అర్హుల జాబితా ను సిద్ధం చేసుకొని స్థానిక ఎమ్మెల్యే యశస్వి నీ రెడ్డి సహకారం తో గ్రామ ప్రజలకు అందిరికీ అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనరసింహ స్వామి, ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ మహమ్మద్ షన్ను, ఏఎంసి డైరెక్టర్ లు దేశగని నాగరాజు, బత్తుల వెంకన్న, వల్లబోజు రమేష్, వార్డ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**-సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :–**

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాశీక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బచ్చు విజయ్ కుమార్, నూతి సత్యనారాయణ గౌడ్ డి.సి.సి. అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అమరగాని వెంకన్న, వడ్డెబోయిన నరసింహ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస గౌడ్, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, కోడి లింగయ్య, పగడాల నాగరాజు, షేక్ షకినా, అంబాల వెంకటేశ్వరరావు, తోడేటి దుర్గాప్రసాద్, పెరుగు వెంకటరమణ యాదవ్, జక్కుల వెంకటరమణ, బెల్లం కొండ శరత్, బండి నాగేశ్వరరావు, పెల్లూరి విజయ్ కుమార్, రమణ కుమార్, రవి కుమార్, కొప్పెల్లి శ్రీనివాస్, సమ్మయ్య, బడపట్ల సుదర్శన్, యాదాల నాగేశ్వరరావు, జ్యోత్స్న నాయక్, బత్తిని రాజు, మురళీ కృష్ణ, గంగరాజు, రామకృష్ణ, మాధవి, సతీష్, ముత్యాల రావు, వీరయ్య, మొగలయ్య, చందర్ రావు, రామకృష్ణ, బిసి కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణదారుల ఐదు వాహనాలు సీజ్

**అక్రమ స్థిర,చర ఆస్తులు అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : భూదాన్, ప్రభుత్వ భూముల దురాక్రమణకు పాల్పడి పేద ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి కూడ గట్టుకున్న సుమారు 45 లక్షల విలువ చేసే స్థిర చర ఆస్తుల అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపట్టినట్టు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇప్పటికే నిందితుల నుండి10 లక్షల 40 వేల విలువ చేసే ఐదు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన నిందుతులపై ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్, ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఆయా కేసులలో విచారణలో బాగంగా ఖానాపురం హవేలి పోలీసులు పోలీస్ కస్టడీకి తీసుకున్న నిందుతులు 1) బల్లి శ్రీనివాస్ ఏ శ్రీను, 2)పోలెబోయిన ముత్తయ్య, 3) కొప్పెర వెంకన్న, 4) తాళ్లూరి కృష్ణ, 5) కుంజా కృష్ణయ్య ఏ కృష్ణ, 6) కల్తీ రామ చంద్రయ్య, 7) బాణాల లక్ష్మణాచారి ని విచారణలో వెల్లడించిన వివరాలు ప్రకారంగా సుమారు 1549 మంది పేద ప్రజల (బాధితుల) నుండి వసూలు చేసిన రూ 2,88,38100/– డబ్బుల నుండి కొంత వరకు కోర్టుకు ఖర్చులకు, ర్యాలీలు, సర్వేలు, భూదాన్ వినోబా నవోదయ కాలనీలో తాత్కాలికంగా నిర్మించుకున్న ఇండ్లకు కరెంటు, నీరు, మిగతా సౌకర్యాల పేరుతో ఖర్చు చేశారని,మిగిలిన డబ్బును స్వప్రయజనాలకు, స్థిర ఆస్తుల సంపాదించు కోవడం కొరకు ఖర్చు పెట్టినట్లు నేరాన్ని అంగీకరించారని తెలిపారు. 1)తాళ్లూరి కృష్ణ, ఒక ట్రాక్టర్ ను నెం. ఎ పి 20 టి ఎ 1363, కవిరాజ్ నగర్, రోడ్డు నెం.1 లో 64.54 గజాలవిస్తీర్ణంలో ఇంటిపై 19 లక్షల 90 వేల రూపాయలు ఖర్చు చేసి మొదటి, రెండవ అంతస్తు నిర్మాణం చేశారు. 2) బాణాల లక్ష్మణాచారి, హీరో డీలక్స్ మోటార్ సైకిల్ నెం. టి ఎస్–05–ఇ ఆర్–1100, కొనుగోలు చేశారు. 3) పోలెబోయిన ముత్తయ్య, టాటా మ్యాజిక్ వాహనము నెం. టిఎస్–28–టి–2868, టాటా ఇంట్రా ట్రాలీ వాహనము నెం. టి ఎస్–04–యుఇ–6290, 5) కొప్పెర వెంకన్న, స్ప్లెండర్ మోటార్‌సైకిల్ మోటార్ సైకిల్ నెం. టి ఎస్–29–బి–8489,10 లక్షల విలువగల ఇండ్ల స్థలం,తన కొడుకు చదువులకు ఖర్చు చేసినాడు.6) చిప్పలపల్లి వీరయ్య, 4 లక్షల 48 వేల ఏడు వందల నాలభై నాలుగు రూపాయల నగదును, 10 లక్షల రూపాయలు ఎన్మూరు కు చెందిన పొన్నెబోయిన బేబీ వద్ద ఉంచినారు, ఎన్నికల సమయంలో వారి పార్టీ మీటింగులకు కొంత ఖర్చు చేసినారని, అలాగే హుస్నా బాద్ పార్టీ మీటింగ్ కు సుమారు రూ. 10 లక్షలు ఖర్చు చేసినారని, ఇతర ఖర్చులకు, స్వప్రయోజనాలకు వినియోగించినారని వారు అంగీకరించినారు. కస్టడీ అనంతరం నిందుతులను తిరిగి ఈ రోజు జూడిసియాల్ రిమాండు తరలించడం జరిగింది. స్థిర చర అస్తుల విలువ సుమారుగా 1.వాహనములు (5) : రూ.10,40,000/–.2.ఇల్లు విలువ : రూ.19,90,000/–.3.ఇండ్ల స్థలం రూ. 10 ,00,000/–.4. బ్యాంక్ ఖాతా లో ని నగదు : రూ.4,48,744 /–మొత్తము అస్తుల విలువ సుమారు గా : రూ.44,78,744 /–లక్షలు గా గుర్తించారు.

# గ్రామ అభివృద్ధే గ్రామ సభ

**ప్రత్యేక అధికారి దుర్గ ప్రసాద్.**



**నడిగూడెం ఏప్రిల్ 2 ( మీడియా టుడే ):–**

నడిగూడెంమండలం తెల్లబల్లి గ్రామంలో గురువారం గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి ఎ పి ఏమ్ దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం లో ని సమస్య లపై అవగాహనలు సూచించారు . ముఖ్యంగా గ్రామశీ లోని మహిళలు పొదుపు సంఘాలలో ఉండాలని బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవాలని అన్నారు. గతశీలో కొన్ని సంఘాలు రుణాలు తీసుకొని అవి మరల ఋణం జమచేయకుండ ఉన్న సంఘాలు మీ సమస్య బ్యాంక్ అధికారులకు తెలిజెస్తే వారు సమస్య పరిష్కాచేస్తారు అని అన్నారు. అలాగే గ్రామశీ లో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల శాతం పెంచాలి, ఇప్పటికె ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకార్యాలు విధ్యార్థులకు ప్రభుత్వం కల్పింస్తుది ప్రవైట్ పాఠ శాలలో అధిక డబ్బును వసులు చేస్తూ మధ్య తరగతి కుటుంబాలకు భారశీగా మారంది అని ఈ విషయం పై గ్రామ ప్రజలు ఆలోచన చేయాలి అన్నారు.గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో మండల అధికారి ఎ పి ఏమ్ దుర్గ ప్రసాద్, గ్రామ కార్యదర్శి ప్రవళిక, సర్పంచ్ సరోజినీ రంగయ్య,ఉప సర్పంచ్ వీరబాబు,ఎ ఓ ఎ, లాల్ మహ్మద్, వార్డ్ నెంబర్ లు హైస్కూల్ ప్రధానోపా ధ్యాయురాలు పద్మావతి,మాజీ సర్పంచ్ వెంకట నరసయ్య, మాజీ ఎంపీటి సి నారాయణ రావు, ఫిల్డ్ అసిస్టెంట్ సుధాకర్,ఆశా వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ మహిళా సంఘాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో
# తర్నికల్ గ్రామాభివృద్ధికి కొత్త దిశ

**-గ్రామాలు,పట్టణాల అభివృద్ధికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" దోహదపడుతుంది,**

**- నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ - మీడియా టుడే**



**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 02**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ ప్రజా పాలన గ్రామసభకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుని ప్రణాళికలు రూపొందించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కీలకంగా మారనుందని, మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లావ్యాప్తంగా 460 గ్రామపంచాయతీలు మరియు నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీల పరిధిలోని 85 వార్డుల్లో గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐదు దశల్లో అమలు చేస్తూ, ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.విద్య, వైద్య, వ్యవసాయం సహా పది ముఖ్య థీమ్‌లతో రూపొందించిన ఈ ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నిజమైన లబ్ధిదారులకు ఈ పథకాలు చేరేలా చూడటమేనని కలెక్టర్ స్పష్టం చేశారు.విద్యా రంగంలో కూడా పలు మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ నుంచి పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ?5 లక్షల ప్రమాద భీమా కల్పించే ఇందిరమ్మ ఆర్థిక భీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వల్ల విద్యార్థులు మరియు కుటుంబాలకు కలిగే నష్టాన్ని గుర్తించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రణాళిక ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమై, గ్రామాల పచ్చదనం మరియు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి,ఉపసర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించాలి

**కొనుగోలు కేంద్రాల లేమితో దళారుల దోపిడీ: ఏఐకేఎఫ్ ఆగ్రహం**

**ఏప్రిల్ 7న జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు - మే 12, 13, 14న వరంగల్‌లో రైతు జాతీయ మహాసభలు**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02,మీడియా టుడే.**

ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతుండగా, దళారులు మరియు వ్యాపారులు మద్దతు ధర కంటే క్వింటాకు రూ.800 వరకు తక్కువకు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్నలకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.2400 మద్దతు ధర అమలు కాకపోవడం దురదృష్టకరమని వారు విమర్శించారు. రైతుల ప్రయోజనాల కోసం మార్క్‌ఫెడ్, నాఫెడ్, సివిల్ సప్లైస్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను వెంటనే రంగంలోకి దించి, గ్రామాల వారీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో జరిగిన ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షత వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పత్తి పంటలో దిగుబడులు రాకపోవడంతో ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు, యూరియా కొరతను తట్టుకుని కష్టపడి పంట పండించినా, మార్కెట్‌లో సరైన ధర దక్కక మళ్లీ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా ఉండటం వల్ల మధ్యవర్తులు, దళారులు రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని లాభపడుతున్నారని అన్నారు. రైతులు తమ పంటను నష్టపోకుండా విక్రయించుకునేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే రైతాంగం మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడుతుందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ఏప్రిల్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మార్కెట్లలో జరుగుతున్న



క్రయవిక్రయాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఏప్రిల్ 9న వరంగల్ మార్కెట్, ఏప్రిల్ 15న ఖమ్మం మార్కెట్‌ను రైతు సంఘం ప్రతినిధి బృందం సందర్శించనున్నట్లు వెల్లడించారు.

**మే 12, 13, 14 తేదీల్లో వరంగల్‌లో రైతు జాతీయ మహాసభలు**

దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయడం లక్ష్యంగా అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) మరియు జమ్మూరి కిసాన్ సభ (జేకేఎస్) విలీన ఐక్యత మహాసభలు మే 12, 13, 14 తేదీల్లో చారిత్రాత్మక వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు.ఈ మహాసభలకు దేశంలోని పలు రాష్ట్రాల రైతు ఉద్యమ ప్రతినిధులు హాజరై, భవిష్యత్తు రైతాంగ పోరాటాలపై కార్యాచరణను చర్చించి ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభల ప్రచార కరపత్రాలను రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆవిష్కరించారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రజలంతా సహకరించాలని నాయకత్వం పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసరెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబా బాబురావు, వి. తుకారాం నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కుర్ర రవీందర్ గౌడ్, సింగతి మల్లికార్జున్, కర్ర రాజిరెడ్డి, మారం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం కట్టుబడి ఉంది

**-గ్రామసర్పంచ్ తుడి అనూష యుగేందర్ రెడ్డి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే ఏప్రిల్02:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొడకండ్ల మండల పరిధిలోని పాకాల గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ తుడి అనూష యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుడి అనుష యుగేందర్ రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడు నెలలు అయ్యిందని ,గ్రామంలోని మౌలిక వసతులు పారిశుధ్యం,విద్యుత ్,త్రాగునీరు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, 'మేం పాలకులం కాదు. .సేవకులం..అన్న భావవనతో ప్రజల ఆకాంక్షలు,





అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని,గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం కట్టుబడి ఉందని,ప్రభుత్వ పథకాలంటే కాగితాలపై కాదు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నదే సంకల్ప మని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిలూరి బిక్షం,ఏవో నవ్య,కార్యదర్శి ఎండి షరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ జి సాలయ్య, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా మహిళా సంఘాలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, కామెడీ శ్రీనివాస్, పల్లె సోమయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై దాడి ఆపాలి

**మహాత్మా గాంధీ పేరు తొలగించే ప్రయత్నం సహించం: కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**

**కేసముద్రం మండలంలో ఉపాధి హామీ కూలీల సంతకాల సేకరణ...**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02,మీడియా టుడే.**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆ ర్ఈజీఏ)పై కేంద్ర ప్రభు త్వం దాడులుచేయడం ఆపాలని, పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించే ఎలాంటి ప్రయత్నాన్నైనా ప్రజలు సహించరని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. అఖిల భారత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు, అసంఘటిత కార్మిక విభాగం జాతీయ చైర్మన్ ఉదిత్ రాజ్, తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ సూచనలతో చేపట్టిన "ఎంజీఎన్ఆర్ఈజీఏను కాపాడండి వి.బి.జి.రామ్ .జీని తొలగించండి" కార్యక్రమంలో భాగంగా మహబూ బాబాద్ జిల్లా కె. సముద్రం మండలంలో ఉపాధి హామీ కూలీలతో విస్తృతంగా సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమం ఆర్పంపల్లి, కోరుకొండపల్లి, మెహబూబ్‌పట్నం, సప్పిడిగుట్ట, అన్నారం గ్రామాల్లో నిర్వహించారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. రాజశేఖర్ రెడ్డి, కె. సముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామీణ కూలీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు దాశ్రు నాయక్ మాట్లాడుతూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే చర్యలు చేపడుతోందని తీవ్రంగా విమర్శించారు.కూలీల కడుపు కోసి కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల హక్కులను కాపాడటానికి ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రతి చర్యను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని స్పష్టం చేశారుమహాత్మా గాంధీ పేరు ఈ పథకానికి కేవలం ఒక పేరు మాత్రమే కాదని, అది గ్రామీణ ఉపాధి, సామాజిక న్యాయం, పేదల గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడి పేరును తొలగించే యత్నం దేశ చరిత్రను, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని అవమానించడమేనని అన్నారు.గ్రామీణ పేదల ఉపాధి, హక్కులు, గౌరవం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఎంజీఎన్ఆర్ఈజీఏను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు మున్నా జానీ, జిలానీ,కె. సముద్రం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ ఖాన్,ఆర్పంపల్లి సర్పంచ్ వెంకటమ్మ, కోరుకొండపల్లి సర్పంచ్ బాలాజీ రెడ్డి,మెహబూబ్‌పట్నం సర్పంచ్ ఎల్లయ్య, సప్పిడిగుట్ట సర్పంచ్ భద్రు నాయక్,అన్నారం సర్పంచ్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# ప్రజా పాలనతోనే పేదల జీవితాల్లో మార్పు

**18వ వార్డు సభలో మాజీ కౌన్సిలర్ దేవోజు**

**తిరుమల సదానందం వ్యాఖ్యలు**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 02,(మీడియా టుడే )**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చేరవేయడమే లక్ష్యంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా నర్సంపేట మున్సిపాలిటీలోని 18వ వార్డులో గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో నర్సంపేట మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు, వార్డు అభివృద్ధి అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు.గత పాలనలో రేషన్ కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన పేద కుటుంబాలకు ప్రస్తుతం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సంక్షేమ పథకాల లబ్ధిని అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి నేరుగా పాలన ఫలాలు అందే విధంగా పని చేయడమే నిజమైన ప్రజా పాలన అని వ్యాఖ్యానించారు.నర్సంపేట పట్టణ అభివృద్ధి గతంలో నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో పట్టణ రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, పౌర సౌకర్యాల మెరుగుదల కోసం నిధులు సమీకరించి పనులు ముందుకు తీసుకెళు తున్నారని చెప్పారు.అలాగే, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజల్లో ఆశలు కలిగించి నిరాశపరిచిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని వివరించారు. పేదల ఆశయాల సాధనే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.18వ వార్డు అభివృద్ధి విషయంలో కూడా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని సభాముఖంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్, స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, ఏప్రిల్ 2 (మీడియా టుడే):-**
గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామసభ లో మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ సూరయ్య, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు లింగయ్య, మనిషా, విజయ, సరస్వతి, శైలజ, మహేందర్ ప్రసాద్, మాధవి, నాజియా, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,విద్యుత్ ఏఇ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిదులు, గ్రామ పెద్దలు,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వ్యవసాయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, వివోలు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనా సాగరం ముజ్జుగూడెం గ్రామాలలో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

### ప్రజా పాలనలో వెల్లువెత్తిన రైతుల నిరసన

### ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి





**నేలకొండపల్లి ఏప్రిల్ 2 మీడియా టుడే**
నేలకొండపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామసభలలో రైతుల నుండి నిరసనలు వెల్లువెత్తాయి. తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని అనాసాగరం, ముజ్జుగూడెం, చెన్నారం, మోటాపురం తదితర గ్రామాలలో రైతులు, ఆ పార్టీ కార్యకర్తలు రైతాంగ సమస్యలపై అధికారులను నిలదీశారు. మండల వ్యాప్తంగా యాసంగి సీజన్ లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, ధాన్యం పంట చేతికొచ్చి పది రోజులు గడిచిన నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో దళారుల చేతిలో తీవ్రంగా మోసపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా భావించి దళారులు తమ పంట ఉత్పత్తులను నాణ్యత పేరుతో ధరలు తగ్గించి అందిన కాడికి దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడులతో తీవ్రంగా నష్టపోగా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధరలు అందించకపోవడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తమ పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన మద్దతు ధరను చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందించారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభలో అధికారులు చదివిన ప్రగతి నివేదిక అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. ఇక్కడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు డిప్యూటేషన్ పై వేరే గ్రామానికి వెళ్లడం, గువ్వలగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిని ఇన్చార్జిగా నియమించడం, గువ్వలగూడెంలో కూడా గ్రామసభ ఉండడంతో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎం రాధాను ఒక్కరోజు కార్యదర్శిగా విధులు అప్పగించడంతో గ్రామసభ ప్రగతి నివేదిక గందరగోళంగా మారిందన్నారు. నేలకొండపల్లి ప్రగతి నివేదికపై ఇన్చార్జ్ అధికారులకు సరైన అవగాహన లేకపోవడంతో అర్హులైన పెన్షన్ దారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, రేషన్ కార్డ్ హోల్డర్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం కావాలంటే ప్రస్తుత కార్యదర్శి డిప్యూటేషన్ రద్దుచేసి ట్రాన్స్ఫర్ చేయాలని, తద్వారా రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు. అధికారులు చదివి వినిపించిన ప్రగతి నివేదికలో పెన్షన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక అంశాలలో లోటుపాట్లు ఉండడంతో వాటన్నింటినీ సరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, ఎడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, అనాసాగరం, మోటాపురం సర్పంచులు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, ముజ్జుగూడెం ఉపసర్పంచ్ దండా రాణి, దండ సైదారావు, సత్యనారాయణ, తుమ్మలపల్లి అప్పారావు, గుడవర్తి సత్యనారాయణ, కర్రి నరసింహారావు, కోడి రామకృష్ణ, బొడ్డు మధు, గుడవర్తి శ్రీనివాసరావు, కె.వి చారి, రాయపాటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో మహిళా సర్పంచ్‌కు అవమానమా

### మహిళా సర్పంచ్‌ను అవమానించడం దారుణం

### ప్రజా పాలన ఫ్లెక్సీ వివాదం.. కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహం

### క్షమాపణ చెప్పి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్



**వరంగల్ జిల్లా,ఏప్రిల్ 02, (మీడియా టుడే )**
ఖానాపురం మండలంలోని జిల్లా అయోధ్య నగర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా చోటుచేసుకున్న ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామసభ నిర్వహణలో భాగంగా గ్రామసభ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా సర్పంచ్ ఫోటో ప్రజా పాలనకు సంబంధించిన ఫ్లెక్సీపై ఉండటాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఫ్లెక్సీని తొలగించాలని, చింపేయాలని ప్రయత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మహిళా సర్పంచ్ అని కూడా చూడకుండా దుర్భాషలతో మాట్లాడటం, అవమానకర వ్యాఖ్యలు చేయడం, గ్రామంలో ఘర్షణాత్మక వాతావరణానికి కారణమైందని గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభకు అధ్యక్షత వహిస్తున్న ప్రజాప్రతినిధి ఫోటో ప్రజా కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీపై ఉండటంలో తప్పేముందని వారు ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పారదర్శక పాలన అనే లక్ష్యాలతో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం పేరుతోనే మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడం, ఫ్లెక్సీ వివాదాన్ని సృష్టించడం, ప్రజల మధ్య ఉద్రిక్తతలు రేకెత్తించడం ప్రజాస్వామ్య విలువలకు, ప్రజా పాలన స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు. మహిళలకు గౌరవం, స్థానిక సంస్థలకు మర్యాద, గ్రామసభ వ్యవస్థకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో, ఒక మహిళా సర్పంచ్‌పై వ్యక్తిగతంగా దూషణలు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన కాంగ్రెస్ నాయకులు వెంటనే తమ అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, మహిళా సర్పంచ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు, కార్యకర్తలు సహనం, పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య పరిపక్వతతో వ్యవహరించాలని కోరారు. గ్రామంలో శాంతి, పరస్పర గౌరవం, ప్రజల సమస్యల పరిష్కారమే అసలు ప్రజా పాలన లక్ష్యమని, వ్యక్తిగత దాడులు, అవమానాలు, ఘర్షణాత్మక ప్రవర్తనతో ప్రజలకు తప్పు సందేశం వెళ్లే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## సర్పంచ్ పాలకి సురేష్



**కోదాడ, ఏప్రిల్ 02 (మీడియా టుడే)-:**
ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ పాలకీ సురేష్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం జరిగినది. ఈ సమావేశంలోఅధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లు ఇందిరమ్మ ఇల్లు ,పెన్షన్లు, ప్రతి కుటుంబానికి ఇందిరా జీవిత బీమా పథకం ద్వారా 5 లక్షలు ఆర్థిక సంవత్సరంలో ఇస్తారని చెప్పినారు .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో సూర్యనారాయణ, డిఎల్పిఓ పార్థసారథి, ఎంపీడీవో ఇస్సాక్ అహ్మద్, ఎమ్మార్వో వాజిద్ అలీ, రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, వైస్ సర్పంచ్ పత్తిపాక రమాదేవి, వార్డ్ మెంబర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు, హై స్కూల్ హెడ్ మాస్టర్ లింగారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

### కవితా రెడ్డి నియామకంతో బీజేపీలో నూతనోత్సాహం

### సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తాం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి.



**కోదాడ, ఏప్రిల్ 02 (మీడియా టుడే)-:**
కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని పోయి సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణతో ఉద్యోగావకాశాలు!

**మణుగూరు, ఏప్రిల్ 02(మీడియా టుడే):**
నిర్మాణ కార్మికుల సంక్షేమం, నైపుణ్య అభివృద్ధి దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ బిల్డింగ్ అండ్ అథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు సంక్షేమ ,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పథకాలు ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే అనుభవం ఉన్న కార్మికులకు Recognition of Prior Learning (RPL) ద్వారా అధికారిక గుర్తింపు ఇవ్వబడనుంది. మేస్త్రీ, బార్ బెండింగ్, ఎలక్ట్రికల్, పెయింటింగ్ వంటి రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సర్టిఫికేషన్ అందించడంతో, వారి నైపుణ్యాలకు గుర్తింపు లభించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి .అలాగే, 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువ కార్మికులకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణలో ప్లంబింగ్, కార్పెంట్రీ, మెకానిక్, ఎలక్ట్రికల్ వంటి విభాగాల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడుతుంది. శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నిర్మాణ కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, యువతకు స్థిరమైన ఉపాధి దారులు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక గ్రామసభ



**మీడియా టుడే మధిర:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మండల వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు గ్రామ సర్పంచి నంద్రు అశ్విని అధ్యక్షతన గురువారం 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. సర్పంచి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి కి విజయ్ చంద్రం ఎంపీడీవో సురేందర్ పాల్గొని సభ తీరుతురులను పరిశీలించి ఫిర్యాదారుల సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరలో సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజాసంక్షమే ప్రభుత్వ లక్ష్యమనే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఎర్రుపాలెం మండలంలో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మండల కేంద్రంలో 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి చరవేగంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఇదంతా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో నిధులు మంజూరు చేయడం వలన అభివృద్ధి దిశగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్లేశ్వరరావు, వ్యవసాయ అధికారులు,జి పి ఓ లు, ఏపిఎం, ఉపసర్పంచి, పంచాయతీ వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అంగన్వాడీలు,వైద్య సిబ్బంది, గ్రామస్తులు, ఫిర్యాదుదారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : సర్పంచ్ తేజవత్ శివాజీ




**నేలకొండపల్లి ఏప్రిల్ 2 (మీడియా టుడే)**

గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అజయ్ తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నేలకొండపల్లిమండల పరిధిలోని అజయ్ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ లో శివాజీ మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాన న్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ షేక్ మదీనా. టి ఏ గోపి. ఉప సర్పంచ్ పూల్ సింగ్. హెచ్ఎం రామారావు. వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు నరేష్. బాలాజీ. రామోజీ. బోడి. గ్రామ ప్రజలు. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పల్లిలోప్రశాంతంగా ముగిసిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**మర్కుక్ ఏప్రిల్ 2 (మీడియా టుడే)**



మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జరిగినటువంటి గ్రామసభలో పలు అంశాలపై చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఆర్ఐ శ్రీధర్ పాల్గొన్నారుఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పుట్ట రామ రాజు ముదిరాజ్ అధ్యక్షత న జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అలాగే అభివృద్ధి పనులపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సమాధానాలు చెప్పడం జరిగింది అదేవిధంగా భవిష్యత్తు లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వాణి మరియు ఉపసర్పంచ్ పుట్ట నరసింహులుమరియు వార్డు సభ్యు లు అక్కమ్మ , గంట స్వామి ,చీకోటి కవిత, బొగ్గుల కనకయ్య, కమ్మరి సుమతి మరియుపాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ మాజీ సర్పంచ్ మంజుల నర్సింలు మాజీ ఉపసర్పంచ్ మహేష్ గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలోప్రశాంతంగా ముగిసిన గ్రామసభ

**మర్కుక్ ఏప్రిల్ 2 (మీడియా టుడే)**




మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జరిగినటువంటి గ్రామసభలో పలు అంశాలపై చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అలాగే అభివృద్ధి పనులపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సమాధానాలు చెప్పడం జరిగింది. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు జరిగే విధంగా చేస్తామని చెప్పడం జరిగింది. మరియు భవిష్యత్తు లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వికాస్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మహిళా సంఘాల వివో బాలమణి ఆరోగ్యశాఖ డాక్టర్ మహతి అంగన్వాడీ టీచర్ విజయ గ్రామ వీఎవో రాజు మరియు గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కర్కపట్లలో బెల్ట్ షాపులు నిషేధానికి సభ ఏకగ్రీవ తీర్మానం

**మర్కుక్ ఏప్రిల్ 2 (మీడియా టుడే)**



మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామంలో మహిళలు మద్యపానం వల్ల అనేక అనర్థాలు జరుగుతు న్నాయని తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయంపై గ్రామ సభలో చర్చించి గ్రామంలో బెల్ట్ షాపులో నిషేధానికి అంగీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా అభిలాష్ ఏ.ఈ హాజరయ్యారుఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కవిత నరసింహులు అధ్యక్షత వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అలాగే అభివృద్ధి పనులపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సమాధానాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మరియు ఉపసర్పంచ్ అన్వర్ పాషా మరియు వార్డు సభ్యు లు పాలె మహేందర్, భాగ్యమ్మ నవనీత, గణేష్, పెంజర ఐలయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం మహిళా సంఘాల వివో చింతకాయల మధుర ఆరోగ్యశాఖ డాక్టర్ అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి వి ఏ ఓ రాజశేఖర్ రెడ్డి మరియు గ్రామ యువకులు పెద్దలు సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ కార్యక్రమం




**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 2**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదన లో భాగంగా చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. చిన్నంబావి మండలంలో 17 గ్రామపంచాయతీల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగిందిచిన్నంబావి మండలంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా (ఏప్రిల్ 2) మండల పరిధిలోని మొత్తం 17,గ్రామపంచాయతీల్లో గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో సాగిన ఈ సమావేశాలు గ్రామ అభివృద్ధికి కొత్త దిశను చూపించాయి.ఈ గ్రామ సభలకు మండల ఎంపీడీవో రామస్వామి, తహసీల్దార్ శ్రీనివాసులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. గ్రామ స్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు కూడా చురుకుగా పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచులు అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది.జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి పెద్ద దగడ గ్రామంలో, తహసీల్దార్ అమ్మాయిపల్లి గ్రామంలో, ఎంపీడీవో లక్ష్మీపల్లి గ్రామంలో పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు. మిగతా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి, గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించారు.సంక్షేమ పథకాలపై అవగాహనఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.అర్హులైన లబ్ధిదారులు ఇంకా పథకాల నుంచి మిగిలి ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులూ సూచించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రజల నుంచి మంచి స్పందనగ్రామ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని గ్రామస్తులు తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరగడం వల్ల గ్రామాల రూపురేఖలు మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సహకరించిన వారికి కృతజ్ఞతలు.గ్రామ సభలను విజయవంతం చేసిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 గ్రామ సభ నిర్వహణ

**- కాంగ్రెస్ ఆరు సంక్షేమ పథకాలపై అవగాహన**

**- కాళీమాత, గాంధీనగర్ వార్డుల్లో విస్తృత ప్రచారం**



**మణుగూరు, ఏప్రిల్ 02(మీడియా టుడే):**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కాళీమాత ఏరియా,గాంధీనగర్ వార్డుల్లో ప్రజాపాలన ప్రగతి నివేదిక--99 కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు పేదల సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ నాయకులు నేల కుమారస్వామి యాదవ్, సురేష్ పాల్గొని పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ప్రజలు కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,గ్రామ సభలో ప్రజల నుంచి పలు సమస్యలు, అభ్యర్థనలు వినిపించగా, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.గ్రామసభ ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శాంసన్, వెంకటరమణ ,మున్సిపల్ అధికారులు సాంసంగ్, ఆర్పి శ్వేత, రమ్యతో పాటు మెడికల్ అధికారుల బృందం ,అంగన్వాడీ టీచర్ డిల్లీ నరసమ్మ,ఎంపిహెచ్ఏ కుమారి,ఆశా వర్కర్ రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాదాయి పల్లి గ్రామానికి నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం

**-సర్పంచ్ పాలకవర్గం అభివృద్ధి పనులు కేటాయించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు**




**టేక్మాల్ : ఏప్రిల్ 1 (మీడియా టుడే)**

గ్రామాల అభివృద్ధికి అన్ని గ్రామా లకు సమాన నిధులు కేటాయించి అభివృద్ధికి అధికారులు నాయ కులు సహకరించాలని, దాదాయ పల్లి సర్పంచ్ పాలకవర్గం డిమాండ్ చేస్తు న్నారు. సీసీ రోడ్ల నిర్మాణా లకు, నిధులు కేటాయించకపోవడంతో, గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. మహిళా సమైక్య భవనం నిర్మాణానికి మండలంలోని ఆయా గ్రామాలకు నిధులు కేటాయించినప్పటికిని తమ గ్రామానికి నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం పట్ల పాలకవర్గం అసంతృప్తిగా ఉందని, ఈ కారణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు పాలకవర్గం హాజరు కావడంలేదని తెలిపారు. తమ గ్రామానికి నిధులు కేటాయించినప్పుడే సమావేశాలు ఏర్పాటు చేసుకుంటామని చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 02**

ఎంతో నమ్మకంగా వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం కూకట్పల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు అంకితభావంతో పేషంట్లుకు సేవలు అందించాలని, అన్ని వేళలలో వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తారని, వారి వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా అని అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావలసిన మరమ్మత్తులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, డెలివరీ టీమ్స్ వంటి సమస్యలను మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన వాటికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. శానిటేషన్ వారితో సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రిని పరిశు భ్రంగా ఉంచాలని సూచిం చారు. మందుల గదిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ పరిశీలించి మందులు అందించాలని సిబ్బందికి సూచించారు.



## సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**భావితరాలకు ఆయన జీవిత చరిత్ర తెలియజేయాలి - అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):**



సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు.సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతిని కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ,ఆయన చేసిన సేవలను పిల్లలకు, యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కులవృత్తులను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బండి రాజుగౌడ్, బుర్ర ధన్రాజ్, కమ్మగారని శంకర్ గౌడ్, పాసిని వెంకన్న గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సరేష్ గౌడ్, శ్రీమతి పి. విజయలక్ష్మి (కన్వీనర్/జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి) తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ సిబ్బంది, పలువురు బీసీ నాయకులు హాజరై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.కార్యక్రమం చివర్లో పలువురు నాయకులు ప్రసంగించి సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన బండి సదానంద యాదవ్



**మందమర్రి / మీడియా టుడేఏప్రిల్ 2 2026:**
మందమర్రి పాత బస్టాండ్‌లో అఖిల భారత యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండి సదానంద యాదవ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించి అఖిలభాత యాదవ సంఘం నాయకుడు బండి సదానంద యాదవ్ కాకా వెంకటస్వామి జ్ఞాపకార్థం మందమర్రి పాత బస్టాండ్ చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అందులో భాగంగానే ఈరోజు స్వర్గీయ కాకా వెంకట్ స్వామి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల తిరుపతి నాగుల దుర్గయ్య తోట నరహరి రామస్వామి ఆర్ రామ్ రెడ్డి ఆటో యూనియన్ రామిరెడ్డి తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల రక్షకులు 108 ఈఎంటిలు

**- గోల్డెన్ అవర్‌లో అద్భుత సేవలు!**

**ఘనంగా జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):**
జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే సందర్భంగా 108 అంబులెన్స్ సేవలలో పనిచేస్తున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2న జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజిరుద్దిన్, భద్రాద్రి జిల్లా సమన్వయకర్తలు సతీష్, మనోహర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. 108 సేవలు ప్రతి మండలంలో అందుబాటులో ఉండి ప్రజలకు అత్యవసర సమయంలో సహాయపడు తున్నాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అత్యవసర పరిస్థితుల్లో 108 సిబ్బంది వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. "గోల్డెన్ అవర్"లోనే బాధితులను సమీప ఆసుపత్రులకు తరలిస్తూ వేలాది ప్రాణాలను కాపాడుతున్నారని అధికారులు వెల్లడించారు.అత్యవసర సేవలలో సమయపాలన, నైపుణ్యం, సేవాభావం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి కాల్‌ను అత్యంత బాధ్యతగా స్వీకరించి, వేగంగా స్పందించడం వల్లే ప్రాణ నష్టం తగ్గుతోందని తెలిపారు.ఎమర్జెన్సీ కాని పరిస్థితుల్లో 108 సేవలను దుర్వినియోగం చేయకుండా, నిజమైన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాద బాదితులను కాపాడితే రహ - వీర్ పథకం ద్వారా రూ.25 వేల పారితోషికం

**జిల్లా ఎస్పీ మహేష్ బి . గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే . ఏప్రిల్ 02**




రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25,000/- నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందజేయబడుతు ఒదని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారుదేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు. ఈపథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే పౌరునిగా భాగస్వామి కావాలని కోరారు.

## ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనుగుణంగా

# నూతన పథకాలు అమలు చేస్తుంది

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఏప్రిల్ 02**
తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజల ఆకాంక్షలు, అవసరాలకనుగుణంగా వారిని అభివృద్ధి పథంలో నడిపేలా నూతన పథకాలను ఏర్పాటు చేస్తూ వారికి ఎంతో ఆర్థిక చేయూత నందిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలియాబాదు, ఎల్లంపేట మున్సిపాలిటిలలోని వార్డు సభలకు అదనపు కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా,మహాలక్ష్మి, ఉచిత బస్సుసౌకర్యం, ?500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారికి మరిన్ని కొత్త పథకాలను అందించాలనే సంకల్పంతో గ్రామ సభలను నిర్వహించుకుం టున్నామన్నారు. జూన్ 2 నుంచి అందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందించడం, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు, దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వంటి కొత్త పథకాలను మన ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అన్నారు. గ్రామ/వార్డు సభలలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రాధాన్యత క్రమంలో చర్యలు చేపడతామన్నారు.ఈ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారు,ఈ పథకాల గురించి తెలియని వారికి మీరే ఈ పథకాల గురించి అవగాహన కల్పించి వారు కూడాఈ పథకాలను వినియోగిం చుకునేలా చూడాలన్నారు. దేశం మొత్తం లో కేవలం తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో మాత్రమే మహిళల ప్రయాణం కోసం ఇలాంటి పథకాలు ఉన్నాయని, వీటిని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఇంటికి చేరడమే ప్రభుత్వం లక్ష్యమని అందులో భాగంగానే గ్రామ/వార్డు సభలు ఏర్పాటు చేసి మిమ్మల్ని భాగస్వామ్యం చేయడంతో పాటు మీ మీ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమన్నారు. అంతకు ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి వీడియోలను ప్రదర్శించడంతో పాటు సాంస్కృతిక కళాకారులు సంక్షేమ పథకాల పై పాటలు ఆలపించారు. అనంతరం లబ్ధిదారులు వారి సమస్యలను అదనపు కలెక్టరు గారికి తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్న లబ్దిదారులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, వైస్ ఛైర్మన్లు, సంబంధిత తహాసీల్దార్లు, నోడల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో ప్రజాపాలన ప్రజలకు చేరువ

**సంక్షేమ పథకాలు ఇంటింటికి - గ్రామాభివృద్ధికి విద్య, వైద్యం కీలకం: కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్01(మీడియా టుడే):**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు నిర్వహించారు. అశ్వాపురం గ్రామపంచాయతీలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు తెలియజేయడంతో పాటు స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం గ్రామసభల లక్ష్యమని తెలిపారు.రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, వడ్ల బోనస్, చేయూత పింఛన్లు, గృహజ్యోతి, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల వంటి పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం పథకాలపై కూడా వివరించారు.పథకాల అమలులో పారదర్శకత కోసం పెండింగ్ దరఖాస్తులు, అర్హత వివరాలను కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.విద్యపై దృష్టి సారిస్తూ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.వైద్య సేవలపై దృష్టి సారిస్తూ వేసవి దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ నిల్వ ఉంచాలని సూచించారు.అశ్వాపురం గ్రామంలో రైతుభరోసా కింద 1,369 మందికి రూ.2.34 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల కింద 58 మందికి రూ.2.90 కోట్లు మంజూరు చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి రూ.75.58 కోట్లు, గ్యాస్ సబ్సిడీ కింద రూ.20.11 లక్షలు, చేయూత పింఛన్లకు రూ.19.33 లక్షలు అందించారు.గృహజ్యోతి ద్వారా 1,156 మంది, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్



ద్వారా 153 మంది లబ్ధి పొందారు. 1,235 రేషన్ కార్డులు జారీ చేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.585.69 లక్షలు, వడ్డీ లేని రుణాలుగా రూ.28.14 లక్షలు మంజూరు చేశారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను సభలో చదివి ప్రజల అభిప్రాయాలు స్వీకరించారు. స్థానిక సమస్యలపై తీర్మానాలు చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు.ప్రజల ఫిర్యాదుల కోసం ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పెట్టెలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సవర్లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంఈఓ వీరాస్వామి, తహసీల్దార్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక

# తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

**- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంపు**

**పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సూచన**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్02 (మీడియా టుడే):**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

## షణ్ముఖ కోల్డ్ స్టోరేజీని పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**మీడియా టుడే మధిర:**
మధిరలో షణ్ముఖ కోల్డ్ స్టోరేజ్ నీ ఏఎంసి సెక్రెటరీ కే చంద్రశేఖర్ తో కలిసి గిడ్డంగిని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల జరిగిన కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా శీతల గిడ్డంగిని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మేనేజర్ తో స్టోరేజ్ లో ఉన్న సరుకు వివరాలు, రైతుల వివరాలు, నిలవ సామర్థ్యం గత సంవత్సరం సరుకు ఎంత ఉంది ఈ సంవత్సరం ఎంత నిలవ ఉంది మొత్తం స్టోరేజ్ కెపాసిటీ ఎంత అని పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సరుకు నిలువు ఉండే విధానం ఇన్సూరెన్స్ చేసే విధానం తదితర అంశాలను అడిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు

## ప్రజా పాలనతోనే పేదల జీవితాల్లో మార్పు

**21వ వార్డ్ సభలో బిఆర్ఎస్ కౌన్సిలర్ శివరాత్రి స్వామి వ్యాఖ్యలు**




**వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 02 (మీడియా టుడే):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు నేరుగా చేరవేయాలనే లక్ష్యంతో చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ శివరాత్రి స్వామి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే ప్రజా పాలన ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. వార్డు స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని బిఆర్ఎస్ కౌన్సిలర్ శివరాత్రి స్వామి తెలిపారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలు, అవసరాలను సభలో ప్రస్తావించగా, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ వార్డ్ సభలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడలో భక్తిశ్రద్ధలతో వీర హనుమాన్ విజయ యాత్ర



**కోదాడ, ఏప్రిల్ 02 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో 'వీర హనుమాన్ విజయ యాత్ర' శోభాయమానంగా జరిగింది. శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ యాత్రను మున్సిపల్ చైర్పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. హనుమంతుని ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, బండారు కవితా రెడ్డి, యాద నవీన్, రచ్చ సతీష్, లక్ష్మి, వెంకటేశ్వరరావు, భూమా గణేష్, కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, రాధాకృష్ణ జిల్లా జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో అభివృద్ధికి బాటలు

- జీడిపల్లిలో గ్రామసభ - ఇందిరమ్మ ఇళ్లతో 10 కుటుంబాల సొంతింటి కల సాకారం
- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం - ఉచిత విద్యుత్,బస్సు,ఆరోగ్యశ్రీతో ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల
- నిర్మాణ దశలో మహిళా సమైక్య భవనం - సంక్షేమ పథకాలతో గ్రామాల్లో మారుతున్న జీవన విధానం
- మీ సమస్యలను మా దృష్టికి తీసుకురండి. సమస్యకు పరిష్కారం చూపుతాం
- మాటలతో కాదు... పనితీరుతోనే నమ్మకం పొందుతాను
- సర్పంచ్ కెశీచ ఆంజనేయులు నేతృత్వంలో గ్రామంలో ప్రగతి వెలుగులులి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 02**
99 ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో గ్రామ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో "గ్రామ సభ " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసరు సురేష్,స్కూల్ హెడ్మాస్టర్ కవిత,ఎలక్ట్రిసిటీ లైన్మెన్ బాబా,రెవెన్యూ డిపార్ట్మెంట్ జిపిఓ స్వామి,ఏఈఓ కీర్తి,ఏఎన్ఎం,ఆశా వర్కర్,అంగన్వాడి టీచర్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు,జీడిపల్లి గ్రామ వార్డు మెంబర్స్,గ్రామ ప్రజలు,రైతులు,వివో ఏ మల్లేష్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్,రేషన్ డీలర్ శివ,పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణగీతంతో గ్రామసభ ప్రారంభించారు .అధికార యంత్రాంగం గా గ్రామానికి సంబంధించిన చేయాల్సిన పనుల గురించి సంబంధిత శాఖ అధికారులు అందరూ పూర్తి డీటెయిల్స్ తో గ్రామ సభకు వచ్చారు,అంతకంటే ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని గ్రామపం చాయతీ సెక్రటరీగ్రామసభ లో చదివి వినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతుండటంతో ప్రజల జీవన విధానంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ సంతృప్తిగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కీలక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం ద్వారా వారు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ ఆర్థికంగా బలపడుతున్నారని వివరించారు. గూడు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఇప్పటికే గ్రామంలో 10 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేసినట్లు తెలిపారు. గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణం కొనసాగుతోందని, నాణ్యత ప్రమాణాలతో త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా,ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల వల్ల ప్రజల జీవన విధానం మరింత మెరుగుపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులను అందిస్తుందని,సన్న బియ్యం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. గ్రామ మాజీ వార్డు సభ్యులు రామకృష్ణ పలు సమస్యలపై గ్రామసభ ద్వారా గ్రామపంచాయతీ పాలకవర్గానికి విన్నవించగా సర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**సర్పంచ్ పదవి స్వీకరించిన అనంతరం సాధించిన అభివృద్ధి పనులు**
సర్పంచ్ పదవి చేపట్టిన కొద్ది కాలంలోనే గ్రామాభివృద్ధికి పలు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామంలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని జీడిపల్లిలో బోరు మోటార్ల ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించామని చెప్పారు. మిషన్ భగీరథ పైప్లైన్ వ్యవస్థలో మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. రహదారిపై చెట్ల కొమ్మలను తొలగించి రవాణా భద్రతను మెరుగుపరిచినట్లు తెలిపారు. అలాగే ఇబ్బందికరంగా మారిన పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతనపోల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి పోల్స్ ఏర్పాటు చేయడం జరిగింది అనివెల్లడించారు. జీడిపల్లి గ్రామానికి సంబంధించిన గ్రామ కౌండం భూములను సర్వే చేసి వారికి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామసభలో సర్పంచ్ తీర్మానం చేయడం జరిగింది.

**మీ సమస్యలను మా దృష్టికి తీసుకురండి. పరిష్కరిస్తాం**
గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు. పాలకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా మీ ముందుకు వచ్చాను. మీ సమస్యలను మా దృష్టికి తీసుకురండి...వాటిని పరిష్కరించే బాధ్యత మాది అని ఆయన అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తెలియజేయాలని, ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీస...

# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కావాలి

**సర్పంచ్ కేతపాగ జయమ్మ**

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 2**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ కేతాపాగ జయమ్మ లక్ష్మయ్య అన్నారు. గురువారం గ్రామంలోని రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటికి తక్షణ పరిష్కారం కోరారు. స్పందించిన అధికారులు సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషనయ్య, వార్డు సభ్యులు అన్నలదాసి పురేందర్, కె. విష్ణు, పురేందర్ నాయుడు, లక్ష్మి అరుణ, మాజీ వార్డు సభ్యుడు



గడ్డం నరహరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఈఓ నార్య నాయక్, విద్యుత్ శాఖ అధికారి ఈశ్వరయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**







**వరంగల్, జిల్లా బ్యూరో ఏప్రిల్ 02, (మీడియా టుడే )**
హనుమాన్ జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం భక్తులతో కళకళలాడింది. ఈ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి దేవాలయానికి చేరుకుని భక్తులతో కలిసి శ్రీ హనుమాన్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, శ్రీ హనుమాన్ స్వామి భక్తి, ధైర్యం, శక్తి, నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు. యువత హనుమంతుని ఆదర్శంగా తీసుకుని అచంచల విశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే, హనుమాన్ స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సమాజంలో ఐక్యత, ధర్మం, శాంతి పరిరక్షించబడాలని మంత్రి ఆకాంక్షించారు. భక్తి, ధర్మం, సేవా భావం మన సంస్కృతికి మూలస్తంభాలని ఆమె అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి పరవశ వాతావరణంలో ఘనంగా సాగాయి. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి , యం సౌజన్య , గౌడ కులస్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే, ఏప్రిల్ 02**

సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధిశాఖ, రాజన్న సిరిసిల్ల అద్వర్యం లో 317వ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ని పరష్కరించుకొని, జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని అడిటోరియుం లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృధి అధికారి యం సౌజన్య ,జిల్లా గౌడ కులస్తుల ప్రతినిధులు పాల్గొని సర్దార్ సర్వాయీ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ కులస్తుల ప్రతినిధులు రాజన్న సిరిసిల్ల జిల్లా అద్యక్షులు , చిదుగు గోవర్ధన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ క్యాషియర్ , తిరుపతి ,అధికార ప్రతినిధులు , లక్ష్మిపధి ,మల్లేశం రామ , అర్గనైసే సెక్రటరీ రాజు గౌడ్ మల్లికార్జున్, టౌన్ డిపో- 1 ప్రెసిడెంట్ బుర చిన్న అంజయ్య, టౌన్ డిపో- 2 ప్రెసిడెంట్ పరశు రాంలు , టౌన్ డిపో- 3 బండారి శ్రీనివాస్, టౌన్ డిపో- 4 శ్రపాకాల అంజయ్య టౌన్ డిపో- 5 బాలసాని అంజయ్య, మండల ప్రతినిధులు , దేవరాజు, కార్తీక్ గౌడ్, మహేష్, శివ కుమార్, శ్రీనివాస్, రవి, పందిర్ల శ్రీనివాస్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**నేలకొండపల్లి ఏప్రిల్ 2 మీడియా టుడే**

బహుజన విప్లవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి కార్యక్రమం గురువారంజెర్రిపోతుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాసాని నాగేశ్వరరావు,అనంతు సత్యనారాయణ, యడవల్లి సైదులు,తాత హనుమంతరావు, కొండా శ్రీనివాసరావు, తుమ్మ ధనమూర్తి, కాసానిసత్యనారా యణ, కాసాని లింగయ్య,చింతలపాటి భాస్కర్, జెర్రిపోతల అంజని,కాసాని సతీష్, కాసాని చందర్రావు ,మక్తాల రామకృష్ణ, యడవెల్లి నాగరాజు,గుణగంటి రామ్మూర్తి, అనంత రామ్మూర్తి,పొన్నగాని రాంభాస్కర్,కట్టెకుల్ల కృష్ణ,పొట్ట సత్యనారాయణ, కట్టికూల్ల వెంకన్న,దేశ బోయిన వెంకటేశ్వర్లు,తుమ్మ యశ్వంత్, తుమ్మ చరణ్,పైడితల నాగేశ్వరరావు,చారి,క్రీస్తునాదం తదితరులు పాల్గొన్నారు..

## దళితులకు పదవి ఉన్న గౌరవం దక్కదా ప్రోటోకాల్ కు తూట్లు పొడుస్తున్న అధికారులు

### ఫ్లెక్సీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోటో వేయడం లో ఎందుకు నిర్లక్ష్యం..?



**కోదాడ ,ఏప్రిల్ 2 (మీడియా టుడే)-:**

దళితులకు ఎంత పెద్ద పదవి ఉన్న గౌరవం దక్కదు అనేది మరో సారి కోదాడ నియోజకవర్గం లో రుజువు అయింది. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపతమ్మ సుదీర్ కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక అయిన నాటి నుండి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సభ లలో, ఇంతకు ముందు ఏర్పాటు చేసిన కొన్ని సమావేశాల లో ఏర్పాటు చేసిన ఏ ఫ్లెక్సీ లో చూసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోటో లేకపోవడం తో దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ కష్టకాలం లో పార్టీ కోసం పని చేస్తే గుర్తించి చైర్మన్ పదవి ఇచ్చారు అని సంబర పడితే నేడు ప్రోటోకాల్ పాటించకుండ అడుగు అడుగున అవమానిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యమా..? ఉన్నతధికారుల ఆదేశాలా..?అనేది అంతు చిక్కని ప్రశ్న గా మారింది.దీనిపై ఎమ్మెల్యే,జిల్లా అధికారులు,స్పందించి నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

## హనుమాన్ విజయోత్సవ ప్రత్యేక పూజలు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఏప్రిల్ 02**

హనుమాన్ విజయోత్సవం సందర్భంగా గురువారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం పంచామృత నవ కలశాభిషేకం మన్యసూక్త పారాయణం వివిధ రకాల పుష్పాలు తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఁ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి భక్తులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు

### -కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు . అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో ఉండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

## పెళ్లి వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, ఏప్రిల్ 02 :**

శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహానికి మానకొండూర్ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సతీసమేతంగా హాజరయ్యారు .కరీంనగర్ - జగిత్యాల మార్గంలో గల వసుధ కన్వెన్షన్ లో గురువారం జరిగిన ఈ పెళ్లి వేడుకకు సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, తిమ్మాపూర్ సీఐ సదర్ కుమార్ తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

### ఖమ్మంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ అమలు




**నేలకొండపల్లి ఏప్రిల్ 2 మీడియా టుడే**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కూసుమంచి తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని చెప్పారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని కలెక్టర్ చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నామని ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో మిగిలిన మండలాలకు దీనిని ప్రభుత్వం విస్తరిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

### నల్లగొండ సభలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మీడియా టుడే. మానకొండూరు,ఏప్రిల్ 2**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేరువ చేసేందుకే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పరిపూర్ణ అవగాహన కల్పించాలన్నదే గ్రామసభల ప్రధానోద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలనలో అమలు చేస్తున్నామన్నారు. ఈ గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గురించి వాస్తవాలను మాత్రమే ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ జారీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి ఆయన ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి తదితర పథకాల ద్వారా మరింత మేలు చేకూరుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధిని కాంక్షిస్తూ పథకాలను అమలు చేస్తున్నదని, ఆయా పథకాల్లో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.అంతే కాకుండా ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలలను సాకారం చేస్తున్నామన్నారు. నివేశన స్థలాలు లేని వారికి ప్రభుత్వపరంగా స్థలాలు ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులును చేయాలన్న రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మహిళల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, అదరగొట్టే మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, వాటిని ఆచరణలో పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. వడ్డీ లేని రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట మహిళలను గత ప్రభుత్వం దగా చేసిందని డాక్టర్ కవ్వంపల్లి కన్నెర్ర చేశారు. రైతు బంధు,రైతు భీమా పేరిట కేసీఆర్ ఓట్లు దండుకునేందుకే ప్రయత్నించారే తప్ప చిత్తశుద్ధితో దాన్ని అమలు చేయలేకపోయారన్నారు. రైతుల కన్నీళ్లు తుడవడం, వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం,విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరానికి గ్రామ సభలు తోడ్పడతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ఇవి వేదికవుతాయన్నారు. గ్రామసభల్లో అన్ని ప్రభుత్వశాఖలు ప్రగతి వివరాలు వెల్లడించడం ద్వారా ప్రజలకు పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఫలితంగా ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధిపొందేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఆమె కోరారు. అంతకు ముందు నల్లగొండ గ్రామానికి సంబంధించి వివిధ శాఖల ద్వారా చేపట్టి అభివృద్ధి పనుల గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నల్లగొండ గ్రామ సర్పంచ్ జింక మారుతి, మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉప అధికారి డాక్టర్ రాజగోపాల్,ట్రాన్స్ కో కార్యనిర్వాహక ఇంజినీర్ ఎండీ ఖాసిం, ఐకేపీ ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ అధికారులు శ్రీలత, ఫర్వీన్, ఎంపీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ ఏఈ సాయిశ్రీజ, ఉప సర్పంచ్ రేణుక, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్,గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రాము,రమేశ్, మార్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన రోడ్డు విస్తరణ పనులు

**వాహన దారుల నరక యాతన**



**నడిగూడెం , ఏప్రిల్ 2,(మీడియా టుడే):-** నడిగూడెం నుంచి శాంతినగర్ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులు వాహనదారులకు నరకప్రాయంగా మారాయి. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చే క్రమంలో కంకర పోసి వదిలేయడంతో, ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. గురువారం ఆదర్శ పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు కంకరలో దిగబడిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనాలు కనీసం ముందుకు కదలలేని పరిస్థితి.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 15 నుండి డిగ్రీ పరీక్షలు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ పరీక్షల ప్రణాళికలను గురువారం విడుదల చేసింది.బిఏ, బీకాం, బీఎస్సీ,అన్ని డిగ్రీ II, IV, VI. (యు.జి) కోర్సులో సెమిస్టర్ పరీక్షలు 15-04-2026 నుండి 06-05-2026 వరకు జరగనున్నట్టు తెలిపారు.ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైటు లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా పరీక్షలనియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 02)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో కౌండిన్య గోపాపొదుపు సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు. శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 316 వ వర్ధంతి సందర్భంగా బహుజన కులాలు అందరూ ఆ మహావీరుని స్మరించుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌండిన్య అధ్యక్షులు కన్న వెంకటేశ్వర్లు గౌడ్ సమ్మెట సుధాకర్ గౌడ్, జిల్లా గోపా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్ కమిటీ సభ్యులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్ మేడి ప్రవీణ్ గౌడ్ గోపగాని శ్రీనివాస్ గౌడ్ బాల్న సురేష్ గౌడ్ కప్పల అనిల్ గౌడ్ బత్తిని శంకర్ గౌడ్ పూజారి సందీప్ గౌడ్ నలమాస సురేష్ గౌడ్ భీమ గాని వేణు గౌడ్ పానుగంటి రామకృష్ణ గౌడ్ పానుగంటి అజయ్ గౌడ్ కూలర్ రంజిత్ గౌడ్ బుర్ర జోగులు గౌడ్ నలబాస శ్రీనివాస్ గౌడ్ బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ ముత్యం వెంకన్న మెరుగు మల్లయ్య గౌడ్ బాల్నే సూరిబాబు గౌడ్ ఈ కార్యక్రమంలో కౌండిన్య పొదుపు సభ్యులు మరియు గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా న్యూ విజన్ స్కూల్ 12 వార్షికోత్సవ వేడుకలు

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్.**

**మండల విద్యాధికారి వనం సత్యనారాయణ.**

**విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి :**

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**నడిగూడెం, ఏప్రిల్ 2 (మీడియా టుడే)- ;** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఆదిశ గా అడుగులు వేయాలని నడిగూడెం మండ విద్యాధికారి వనం సత్యనా రాయణ, సర్పంచ్ దున్న శ్రీని వాస్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల న్యూ విజన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాటాడుతూ... విద్యార్థులు పాఠశాల దశలోనే ఒక లక్ష్యం నిర్ణయించుకోని ఆ దిశగా అడుగులు వేసి భవిష్యత్తు లో విజయం సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. విద్యార్థులు చదువులతోపాటూ, క్రీడల్లో నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. వార్షిక వేడుకల సందర్భంగా నిర్వహించిన డాన్స్ పోటీలు ఆకట్టుకున్నాయి. .ఈ కార్యక్రమం లో కేఆర్పిపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు మహేంద్ర ప్రసాద్,దున్నా మనీషా,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం

**త్వరలో ఇందిరమ్మ భీమా పథకం అమలు చేస్తాం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో చెక్కపల్లిలో గ్రామసభ, వేములవాడ పట్టణంలోని**

**25 వార్డులో వార్డ్ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు**








**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే ఏప్రిల్ 02** ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం గ్రామ సభ, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. చెక్కపల్లి గ్రామం, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో ఆరు గ్యారంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్ళిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల సన్న బియ్యం పంపిణీ చేసి సంవత్సరం అయిన సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నం బియ్యంతో భోజనం చేశారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని ప్రకటించారు. ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డు, కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. చెక్కపల్లి-వట్టేముల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని వెల్లడించారు. రూ. 6 కోట్లతో భీమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేశామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ తెలిపారు. రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్సు స్టాండ్ బరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేసారు. మహాలక్ష్మి కింద ఆర్టీసీ బస్సులో నిన్నటి వరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలు చేసి రూ. 10 వేల కోట్లు ఆదా చేశారని తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో ప్రథమ స్థానంలో ఉన్నాం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 1303 ఇండ్లు పూర్తి చేసి రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే సర్పంచులు, మున్సిపల్ చైర్మెన్లు, వార్డ్ సభ్యులకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామని వెల్లడించారు.రైతు రుణమాఫీ కింద 46,492 మంది రైతులకు రూ. 370 కోట్లు చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు 21,829 మంజూరు చేశామని తెలిపారు. 1,03,537 కుటుంబాలకు ఇప్పటిదాకా రూ. 500 లకే.... 1,76,947 సిలిండర్లు పంపిణీ చేసామని గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని తెలిపారు.రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ , ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందజేయనున్నదని వివరించారు. జిల్లాలోని పలు రెసిడెన్షియల్ విద్యాలయాలకు ఇటీవల గీజర్లు అందించామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు, తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టళ్లకు 20 ఫ్రీజర్లు పంపిణీ చేశామని గుర్తు చేశారు. దీంతో విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు, పాలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని వివరించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలకు తాను, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, మండల అధికారులు తనిఖీ చేస్తున్నారని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత, ఆవరణ పరిశీలిస్తున్నారని తెలిపారు.

# బియ్యం పంపిణీలో అవకతవకలకు తావులేదు

**పౌరసరఫరాల శాఖ సేవలు పారదర్శకంగా నిర్వహించాలి**

**పిడిఎస్ బియ్యం ప్రజలకు పంపిణీలో అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై కఠిన చర్యలు**



**టేక్మాల్: ఏప్రిల్ 2 (మీడియా టుడే)** టేక్మాల్ మండలం వెలుపుగొండ రేషన్ షాపును జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలురేషన్ డీలర్ దినకర్ పై జు.జ్ఞాజు 1995 నిబంధనల ప్రకారం06-వా కేసు నమోదుజిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ మెదక్ జిల్లాలో పౌరసరఫరాల శాఖ విధులు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ వెల్లడించారు. గురువారం ఆంధ్రప్రభ, వార్తాపత్రికలలో రేషన్ షాపులో అక్రమాలు అనే వార్తకు స్పందించిన నిత్యానంద్ టేక్మాల్ మండలం వెలుపుగొండ గ్రామం 1708004 రేషన్ షాప్ ను జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు స్టాక్ రిజిస్టర్లు మరియు భౌతిక నిలువలను పరిశీలించగా రేషన్ షాప్ డీలర్ శ్రీ దినకర్ వద్ద 36.32 క్వింటాల పిడిఎస్ బియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారించబడిందని వెల్లడించారు దీనిపై సంబంధిత డీలర్ పై ఈసీ యాక్ట్ 1955 నిబంధనల ప్రకారం 6-వా కేసు నమోదు చేయబడింది అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రేషన్ షాపు డీలర్లుకు తగు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను మార్గదర్శకాలను మరియు సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించడం జరిగిందన్నారు మూడు నెలలకు సంబంధించిన బియ్యం కార్డుదారులకు ఎలాంటి అవకతవకలకు పాలుపలకుండా సక్రమంగా పంపిణీ చేయవలసిందిగా సూచించారు. రేషన్ షాప్ డీలర్లు భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సర్వాయి పాపన్నకు నివాళులు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 2:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సబ్బండా జాతుల రాజ్యాధికారం కోసం పోరాడి భూస్వామ్య ఫ్యూడల్ పెత్తం దారుల వ్యవస్థలను అణచివేసి బహుజన రాజ్యం స్థాపించినా గొప్ప వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరటి శ్రీనివాస్, నాయకులు కాట్పల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నరస గౌడ్, ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, కౌడిన్య యూత్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే, ఏప్రిల్ 02** : వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


# బాబూ జగ్జీవన్రామ్ , అంబేద్కర్ విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించండి

**-తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి కమిటీ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం, ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి సభ్యులు గురువారం నాటి జెఏసి సభ్యుల సమావేశం లో డిమాండ్ చేసారు. గత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 న మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రాం జయంతి సందర్బంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలం లోని అంబేద్కర్ వాదులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు. విగ్రహాల ముసుగుల తొలగించే విషయం లో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు. ఈ సమావేశం లో సముద్రాల లక్ష్మణ్,కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి దారి హద్దులు ఏర్పాటు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 2:** రాయికల్ మండలం మైతాపూర్ గన్నే గుట్ట పైన ఉన్న కనక దుర్గాదేవి ఆలయానికి శుక్రవారం అధికారులు దారి హద్దులు ఏర్పాటు చేశారు. సోమవారం ప్రజావాణిలో ఆలయానికి దారి లేదని ఫిర్యాదు చేయగా జిల్లా, మండల అధికారులు డిజిటల్ పరికరాల సహాయంతో నక్షలో ఉన్న ప్రకారం ఆలయానికి దారి కొరకు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూమి కొలతల శాఖ అధికారి కిషన్ ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున, ఆర్ఐ దేవదాస్, గ్రామ అధికారులు శ్రీనివాస్, నిమ్మల తిరుపతి, వార్డు సభ్యులు అనుమల్ల రమ, బూస గంగామల్లయ్య, తొగిటి నవీన్, భూపల్లి పరమేష్, ఆలయకమిటి ఛైర్మన్ రాజనాల మధు, నాయకులు గన్నే రాజారెడ్డి, కొల్ల కృష్ణారెడ్డి, అనుమల్ల సత్యనారాయణ, పాలడుగు లింగారెడ్డి, శివనీతి కిష్టయ్య, అరవింద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ డాక్టరేట్ వేమూరి సత్యనారాయణ**

**మునగాల ఏప్రిల్ 2 మీడియా టుడే-:** నేడు మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక గ్రామ సభ. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది .. ఈ సందర్భంగా గ్రామ సభలో .. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి దారుల వివరాలను .ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తెచ్చే. నూతన పథకాల వివరాలు తెలిపారు. .. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఇలాంటి గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు. విధిగా పాల్గొనాలని పథకాల అమలుకు సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని. నేటికీ నూతన పాలకవర్గాలు ఏర్పడి. వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా. గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి. ప్రజలకు వివరించి. భవిష్యత్తు లో. గ్రామంలో మౌలిక సదుపాయాలు. అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ లు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం. ఆక్రమణకు గురవుతున్న. గతంలో ఇందిరమ్మ ఇళ్ళకు ఇచ్చిన భూమిలో మిగిలిపోయిన. స్థలాలను కాపాడటం ద్వారకానగర్ నుంచి నర్సింహా పురం. మరియు నర్సింహా పురం నుంచి ఆకుపాముల వరకు బీటీ రోడ్డు నిర్మాణాలపై. చర్చ చేసి. ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్. ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి ఉప సర్పంచ్ రెడ్డ బోయిన ప్రశాంత్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్ కేసగాని కామేశ్వరి వెంకన్న రేవూరి కళ్యాణి బాబు. మీసాల బిక్షం విద్యుత్ అధికారులు ప్రైమరీ స్కూల్ ప్రదాన ఉపాధ్యాయులు. హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్ వాడి సమభావ సంఘం లీడర్లు. గ్రామ పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు యువత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేను బతికుండగా డంపింగ్ యార్డ్ పెట్టనివ్వను

**-హుజురాబాద్ ఎమ్మెల్యే - ఏప్రిల్ 7, 8 తేదీల్లో దీక్ష చేస్తా**

**రాజకీయాలకు అతీతంగా ఉద్యమిద్దాం- 3న బంద్ విజయవంతం చేయండిలి**

**ప్రభుత్వ ఉత్తర్వులను చదివి వినిపించిన పాడి కౌశిక్ రెడ్డి**




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లి సమీపంలో తాను బతికుండగా ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డ్ పెట్టనిచ్చే ప్రసక్తి లేదని, ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమని, ప్రభుత్వ వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డ్ పై ఉద్యమించాలని, ఈ నెల మూడున జరిగే హుజురాబాద్ బంద్ విజయవంతం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన సిర్సపల్లి సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, ఇది ప్రజల జీవిత సమస్య అని, నిజంగానే ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టమవుతుందని, రైతులు మహిళలు పిల్లలు ఇబ్బందులు పడతారని, పశుపక్షాదుల ఉనికి సైతం ప్రశ్నార్థకమవుతుందని పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలు ముక్తకంఠంతో డంపింగ్ యార్డ్ వద్దని కోరుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కి డంపింగ్ యార్డ్ వద్దని, హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని దండం పెట్టి చెప్పానని ఆయన తెలిపారు. “నాపైకోపం ఉంటే నన్ను ఉరి తీయండి.. జైలుకు పంపండి.. కానీ నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టద్దు.. హుజురాబాద్ గడ్డ పోరాటాల అడ్డ.. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో హుజురాబాద్ కమలాపూర్ ప్రాంతం కీలకపాత్ర పోషించింది.. ఈ ప్రాంతానికి పోరాటాలు కొత్త కాదు” అని ఆయన ఉద్వేగంగా అన్నారు. డంపింగ్ యార్డ్ వ్యవహారంలో ఎవరు బురద చల్లేందుకు ప్రయత్నించవద్దని, స్వయంగా ముఖ్యమంత్రి డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించారని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఆయన ఈ సందర్భంగా చదివి వినిపించారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంపై తాను ముఖ్యమంత్రికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు లేఖలు ఇప్పటికే రాసినట్టు ఆయన వివరించారు.

### 7, 8 తేదీల్లో దీక్ష చేస్తా : కౌశిక్ రెడ్డి

డంపింగ్ యార్ హుజురాబాద్ ప్రజలందరి జీవన్మరణ సమస్య అని, ఒకవేళ ప్రభుత్వం ప్రకటనను వెనక్కి తీసుకోకపోతే, డంపింగ్ యార్డ్ ను రద్దు చేయకపోతే తాను ఈ నెల 7, 8 తేదీలలో స్వయంగా జేఏసీ శిబిరంలో దీక్షలో పాల్గొంటానని, 7 న ఉదయం 7 గంటల నుండి 7 వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేస్తానని అయన వెల్లడించారు. ఆ లోపే ప్రభుత్వం నుండి అనుకూలమైన ప్రకటన వస్తుందని ఆశిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

### 3 న బంద్ విజయవంతం చేయండి

బందును అడ్డుకోవాలని పోలీసు అధికారులు ప్రయత్నం చేయవద్దని, పోలీసులు వందలాది మంది ఉంటే హుజురాబాద్ లో లక్ష మంది ప్రజలు ఉన్నారని, ప్రజా పోరాటాన్ని ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. హుజురాబాద్లో మూడో తేదీన బంద్ శాంతియుతంగా జరుగుతుందని బంద్ విషయాన్ని పోలీసు అధికారులతో కూడా చర్చించి సహకరించాలని కోరానని, డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే పోలీసులకు కూడా ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బిజెపి సిపిఐ సిపిఎం తో పాటు అన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాలు బందులో పాల్గొనాలని, ప్రజలు డంపింగ్ యార్డ్ అంశంపై సీరియస్ గా ఉన్నారన్న సంకేతం ప్రభుత్వానికి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. హుజురాబాద్ బంద్ విషయమై ఇప్పటికే వ్యాపార వర్గాలతో తాను చర్చించానని, అత్యవసర సేవలైన దవాఖానాలు మెడికల్ షాపులు తప్ప మిగతావి అన్ని బంద్ పాటించాలని, అందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజానికి నాలుగో తేదీన బంద్ పట్టిద్దామని అనుకున్నామని కానీ తనను సిఐడి విచారణకు హాజరుకావాలని చెప్పినందున చట్టాన్ని గౌరవించే ఉద్దేశంతో తాను మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### టెండర్లు వేయొద్దు

డంపింగ్ యార్డ్ కం ఎనర్జీ ప్లాంట్ కాంట్రాక్ట్ పనులకు ఏవి కూడా టెండర్ వెయ్యొద్దని, వేస్తే తప్పకుండా అడ్డుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ జవహర్ నగర్ లోనూ ఇలాగే ప్లాంట్ పెడితే ప్రస్తుతం అక్కడ జనాలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని స్వయంగా అందరూ చూస్తున్నారని, ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పారని, అక్కడ ప్రస్తుతం ఏమీ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు.

# ఇసుక తరలింపులో పారదర్శకతకు “ మన ఇసుక వాహనం అమలు “

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, గ్రామ పాలన అధికారులకు ఐడీఓసీలో సమావేశం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే, ఏప్రిల్ 02 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో పారదర్శకత కోసం మన ఇసుక వాహనం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, అప్లికేషన్ డౌన్లోడ్, ఆన్లైన్ లో అనుమతులు జారీ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు గ్రామ పాలన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, భవనాలు, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన లిమన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ఇసుక ఎలా బుక్ చేసుకోవాలి? డబ్బు ఎలా చెల్లించాలి? ఇసుక ఏ రీచ్ నుంచి పొందాలి? ఆన్లైన్ లో ఆయా అధికారులు ఇసుక అనుమతులు ఎలా జారీ చేయాలో స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని వివరించారు. ఇసుక కోసం ఆన్లైన్ లో బుకింగ్ చేసుకునే విషయమై రెవెన్యూ అధికారులు సహాయం అందిస్తారని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహితకాలనిలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 2 2026:** మందమర్రి మున్సిపాలిటీలో 4వ వార్డ్ లో ప్రాణహితకాలనిలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికవార్డు సభ నిర్వహించారు. వార్డ్ ఇంచార్జ్ పుల్లూరి లక్ష్మణ్ ,ఆర్పీ దేవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు మున్సిపల్ ఏ ఈ సుమతి ,ఆరై వసంత్ పాల్గొని అర్హులైన లబ్దిదారులు వినతిపత్రాలు సమర్పించాలని కోరారు.మొదట పుల్లూరి లక్ష్మణ్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఆర్పీ దేవేంద్ర వార్డ్ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో తమకు కావాల్సిన వాటిని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాలని కోరారు ఆపై ప్రభుత్వ అధికారులు నిశితంగా పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తారని తెలిపారు అనంతరం వార్డు సభ్యులు తమకు కావాల్సిన వాటిని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే సురేందర్ రమణ ,సదయ్య శ్రీనివాస్ స్వయం సహాయక గ్రూపు అధ్యక్షురాలు వంగజ్యోతి కోడం సుజాత తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డు స్థల మార్పిడికి
# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ప్రణవ్. - ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి -వెంటనే భర్తరఫ్ చేయాలి.**

**-సోషల్ మీడియాలో రీల్స్,లైకులు తప్ప,ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదు.**

**-ప్రజలను హింసించడం మానేసి, ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాం**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకం అని, ఇప్పటికే మున్సిపల్ లో వ్యక్తిరేకంగా తీర్మానం చేశామని, పొలిటికల్ డైవర్షన్ కోసం కౌశిక్ రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని ప్రణవ్ ఆరోపించారు. చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.అసెంబ్లీ సాక్షిగా సీనియర్ శాసన సభ్యుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపించడం దారుణమని,సీనియర్ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుని పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందనీ, వెంటనే కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు. గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి అరాచకాలు ఎక్కువ అయ్యాయని తన ప్రవర్తన రాష్ట్రం మొత్తం చూసిందని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కోరారు. గతంలో గవర్నర్ ను,కులాలను,మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా మాట్లాడడం, జర్నలిస్టులను, వ్యాపారస్తులను బెదిరించడం, కొట్టడం, రైతులను తిట్టడంలాంటి ఘటనల వల్ల నియోజవర్గంలోని ప్రజలు ఇంకెంత కాలం భరించాలి అని తలలు పట్టుకుంటున్నారని, ప్రజలను ఇబ్బంది పెట్టే ఇలాంటి ఎమ్మెల్యే మాకు అవసరమా అని అనుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రికి సంబంధించిన కంపెనీలపై సీబీ,సీఐడి విచారణ వేశామంటేనే మా పార్టీ ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,కౌన్సిలర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**డంపింగ్ యార్డు వేరే చోట మార్చడానికి కట్టుబడి ఉన్నాం..**

డంప్ యార్డ్ పై ఇప్పటికే అధికారులకు పూర్తి సమాచారం అందించామని, డంపింగ్ యార్డ్ సమస్యపై త్వరలో అఖిలపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డినీ కలుస్తామని ప్రజలకు హాని చేసే ఏ కార్యక్రమం ప్రభుత్వం తీసుకోదని మరోసారి స్పష్టం చేశారు ప్రణవ్.హుజూరాబాద్ నియోజకవర్గ భవిష్యత్ మాకు ముఖ్యమని ఇప్పటికే మంత్రులకు ఈ విషయంపై పలుమార్లు పూర్తి నివేదిక అందజేశామని,దీనిపై రద్దుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు.అయితే డంపింగ్ యార్డ్ విషయంలో కావాలని కౌశిక్ రెడ్డి తనపై ఉన్న సీబీ,సిఐడి కేసు నుండి డైవర్షన్ కోసం కొత్త డ్రామా మొదలు పెట్టాడని ఎద్దేవా చేశారు.విచారణ 4తేదీ ఉందని దానికి ముందు బంద్ పిలుపు ఇవ్వడం,విచారణ తర్వాత దీక్షలో కూర్చుంటానని అనడం పట్ల రాజకీయ లబ్ధి స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు.వరంగల్ మీటింగ్ లో చొప్పదండి మీటింగ్ లో సీఎం అనని మాటలను అన్నట్టుగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడని అన్నారు.ఎంత సేపు తన స్వంత రాజకీయ లాభం కోసం ఆలోచించడం తప్ప ప్రజల కోసం కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదని అన్నారు.2022లోనే డంప్ యార్డ్ ప్రతిపాదన వచ్చినప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి అప్పుడు సైలెంట్ గా ఉండి ఇప్పుడు మాట్లాడడం,ధర్నా చేస్తా అనడం రాజకీయ కోణం లేదా అని ప్రశ్నించారు.ఎవరెన్ని చెప్పినా డంప్ యార్డ్ వేరే స్థలానికి మార్చడం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు.

**దళిత వ్యతిరేకి కౌశిక్ రెడ్డి.**

దళిత బంధు విషయంలో అప్పుడు ఎమ్మెల్సీ గా,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి పూర్తి స్థాయిలో ఎందుకు దళిత బంధు ఇవ్వలేదని,చంపినోడే సంతాప సభ పెట్టినట్టు దళిత బంధు విషయంలో అబద్ధాలు మాట్లాడుతున్నాడని అసలు దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి అని,ఆనాడే అందరికి ఇవ్వగా ఎవరు ఆపారని ప్రశ్నించారు.కేవలం ఓట్ల కోసం వారిని వాడుకున్నారని నిజంగా వారి అభ్యున్నతికి పాటు పడాలనే ఉద్దేశ్యం ఉంటే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే ఇచ్చే వాడని అన్నారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఇస్తున్నామని ఓట్ల కోసం కాకుండా వారి అభ్యున్నతికి పాటు పడుతున్నామని అన్నారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం.**

రైతుల అవసరాల దృష్ట్యా సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనీయమని వారి కోరిక మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదృష్టికితీసుకువెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.రైతులెవరూ అధర్యపడవద్దని సూచించారు.

## కరీంనగర్ మండలం చేగుర్తిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ బాషవేణి సరోజన మల్లేశం యాదవ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రత్యేకంగా ప్రజ పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాబోయే రోజుల్లో నిర్వహించే కార్యక్రమాలను దృష్టి లో ఉంచుకొని ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రజా పాలన-ప్రగతి ప్రాణాళిక గ్రామ సభ ప్రత్యేక అధికారి కృష్ణ గౌడ్ ప్రజలకు పథకాలు అమలు గురించి వివరంగా తెలిపారు. అనంతరం పథకాలకు సంబంధించిన దరఖాస్తు లను వినతులను గ్రామ ప్రజలు నుండి సర్పంచ్ బాషవేణి సరోజన మల్లేశం యాదవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాలిపల్లి రవిందర్, కాంగ్రెస్ నాయకులు,ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్, బాషవేణి మల్లేశం యాదవ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెరువకే ప్రభుత్వ పథకాలు
# గ్రామ సభల ద్వారా అవగాహన పెంపు





**మీడియా టుడే మానకొండూరు ఏప్రిల్ 2**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజులలో కార్యక్రమంలో భాగముగా మానకొండూరు మండలములోనీ ముంజంపల్లి మరియు మానకొండూరు గ్రామ పంచాయతీల యందు గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి శ్రీ టి.పవన్ కుమార్ డిప్యూటీ సీఈఓ అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల పై చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లోఎంపీడీఓ వి రాజేశ్వరి ఎంపీవో పంచాయతీ కార్యదర్శి లు,వివిధ శాఖల అధికారులు , సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. మానకొండూరు మండలం లోని (29 )గ్రామ పంచాయతీల యందు గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆయాగ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భార్య కాపురానికి రాలేదని యువకుడు ఆత్మహత్య

**ఆరు నెలల గర్భిణి భార్యతో విభేదాలు... రెండేళ్ల కూతురు అనాథ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే, ఏప్రిల్ 02** : ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామానికి చెందిన న్యాలం రమేష్ (32) కుటుంబ విభేదాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం , రమేష్‌కు ఐదు నెలల క్రితం తన భార్య లావణ్యతో గొడవలు చోటుచేసుకున్నాయి.ఆ సమయంలో ఆరు నెలల గర్భిణిగా ఉన్న లావణ్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు.భార్య కాపురానికి తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రమేష్, ఏప్రిల్ 1వ తేదీ రాత్రి తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుడికి రెండేళ్ల కూతురు ఉంది.మృతుడి అన్న న్యాలం రాజేశం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు

## కో అప్షన్ పదవులకు దరఖాస్తుల ఆహ్వానం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 2:** రాయికల్ మున్సిపల్ లో కో అప్షన్ సభ్యుల పదవులకు అర్హత గల వారు ఈ నెల 8 సాయంత్రం 5గంటల లోపు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కీర్తి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో పరిజ్ఞానం అనుభవం గల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నాలుగు కో అప్షన్ పదవులకు కోసం పరిపాలనలో ప్రత్యేక పరిపాలన అనుభవం కలిగిన ఇద్దరు సభ్యులు ఇందులో ఒకరు మహిళా... మైనార్టీ వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులు ఇందులో ఒక మహిళా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఏఈ పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ ఆవేదన

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 2:**



రాయికల్ పట్టణంలోని 12వార్డులో చీకటి ఎక్కువగా ఉన్న ప్రాంతంలో హైమస్ లైట్ల ఏర్పాటు గురించి... కొత్త లైట్లు ఏర్పాటు గురించి పలుమార్లు ఏఈ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ చిన్న ధర్మపురి ఆవేదన వ్యక్తం చేశారు. ఏఈ పట్టించుకోక పోవడంతో కౌన్సిలర్ స్వంత ఖర్చులతో గురువారం విధి దిపాలు ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి మున్సిపల్ అభివృద్ధి సహకరించాలని కోరారు. దీనిపై ఏఈని వివరణ కోరగా కౌన్సిలర్ సమస్యలను తన దృష్టికి తీసుకురాలేదని తెలిపారు.

## నా పేరు చెప్పి కబ్జాలు, అక్రమ దందాలు చేస్తే ఫిర్యాదు చేయండి

**పైరవీకారులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**అనుమానమొస్తే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారమివ్వండి**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 02 :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన పేరు చెప్పి ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా తన పేరు చెప్పుకుని అక్రమ దందాలు చేస్తూ పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ మేరకు బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సైతం అట్లాంటి పైరవీకారులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేసేవారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇకపై తన పేరు చెబుతూ ఇబ్బంది పెడితే... వెంటనే తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను కోరారు.

## పట్టణంలో వార్డు సభలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 2:** రాయికల్ పట్టణంలో 12 వార్డుల్లో గురువారం వార్డు సభలు నిర్వహించారు. ఒకటవ వార్డులో పలు సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు షాకీర్ వినతిపత్రం అందజేశారు. నాలుగో వార్డులో వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య-శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. జరిగినది. ఇట్టి సభలో వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పదవ వార్డులో మేరు సంఘ భవనంలో కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి అద్యక్షతన వార్డు సభ జరిగింది. ప్రజలు వార్డు సమస్యల గురించి సభ దృష్టికి తీసుకొచ్చారు. కమీషనర్ నాగరాజు, తహశీల్దార్ నాగార్జున, ఏంఈఓ రాఘవులు, ఎస్సై సుధీర్ రావు, ఏఈ తిరుమల, వార్డు అధికారులు, ఆర్పిలు,అంగన్వాడిలు, ఏఎన్ఎంలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103